

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్



(కడప-ఆంధ్రజ్యోతి): మా అక్షరం మీ ఆయుధం అంటూ ఆంధ్రజ్యోతి పునఃప్రారంభమై 22 ఏళ్లు పూర్తి చేసుకుంది. జనాదరణే తన ఊపిరిగా చేసుకున్న ఆంధ్రజ్యోతి.. దమ్మున్న వార్తలతో తెలుగునాట రెండు రాష్ట్రాలలో 19 యూనిట్లు బెంగళూరుతో కలిపి 20 యూనిట్ల నుంచి వెలువడుతోంది. ఇదంతా పాఠకుల ఆదరణతోనే సాధ్యమైంది. 22 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తమను ఆదరిస్తున్న పాఠకులు, సరికొత్త పాఠకుల కోసం కోటి రూపాయల బహుమతులు అందజేసేందుకు ఆంధ్రజ్యోతి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు ఒక్కో మారుతి స్విఫ్ట్ కారు, ప్రతి యూనిట్‌లో మొదటి బహుమతి మోటార్ బైక్, రెండవ బహుమతి 185 లీటర్ల రెఫ్రిజిరేటరు, మూడో బహుమతి 32 అంగుళాల టీవీ అందించనున్నారు. పాఠకుల నుంచి వచ్చిన కూపన్ల నుంచి శనివారం సాయంత్రం 4.30 గంటలకు కడప యూనిట్‌లో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి లక్కీడ్రా ద్వారా విజేతలను ఎంపిక చేయనున్నారు. ఇవి కాకుండా మరో వంద మందికి కన్సొలేషన్ బహుమతులు అందించనున్నారు. ఇక్కడ మొదటి, రెండవ, మూడవ బహుమతులతో పాటు కన్సొలేషన్ బహుమతులు పొందిన 100మంది కూపన్లు బంపర్ డ్రాకు తీసుకోరు. మిగిలిన కూపన్లను ఈనెల 25 నుంచి 30వ తేదీలోపు విజయవాడలో జరిగే బంపర్ డ్రాలో కలుపుతారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చి న అన్ని కూపన్ల నుంచి బంపర్ డ్రాలో ఒక్కరిని మారుతి స్విఫ్ట్‌కారు వరించనుంది. కాగా ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లా పరిధిలోని పాఠకులు శనివారం సాయంత్రం కడప-కర్నూలు జాతీయ రహదారి లోని చిన్నమాచుపల్లెలో ఉన్న ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయానికి హాజరు కావాలి.

అంతా హడావిడే

- మొక్కుబడిగా జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం
- హాజరుకాని 9 మంది జడ్పీటీసీలు



జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్న ఇన్‌చార్జి చైర్‌పర్సన్ శారద

కడప రూరల్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): వైసీపీ సారథ్యంలోని జడ్పీ పాలకమండలి శుక్రవారం ఉదయం నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశం హడావిడి మధ్య కొనసాగింది. ఈనెల 27న జడ్పీ చైర్మన్ ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశం రాజకీయ వాతావరణంలోకి మారిపోయింది. ఎప్పటిలాగా జడ్పీ చైర్‌పర్సన్ జె.శారద 20 నిమిషాలు అలస్యంగా సమావేశాన్ని ప్రారంభించారు. స్థాయి సంఘాలను ఒక్కొక్కటి కాకుండా అన్నీ కలగలిపి గంపగుత్తగా నిర్వహించారు. ఒక్కొక్క స్థాయి సంఘానికి 6 నుంచి 8 మంది జడ్పీటీసీలతో పాటు 7 నుంచి 17 వరకు ప్రభుత్వశాఖల చొప్పున మొత్తం 7 స్థాయి సంఘాలు ఉన్నాయి. ఈమేరకు విడివిడిగా ఒక్కొక్క స్థాయి సంఘంతో సమావేశం నిర్వహించి వాటి పరిధిలోని శాఖలపై చర్చించి ప్రజాసమస్యలకు పరిష్కారం చూపాలి. కానీ సంఘాలన్నిటిని కలగలిపి ఒకేసారి నిర్వహించి అర్థవంతమైన చర్చలేకుండా ముగించేశారు. జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన 4 స్థాయి సంఘాలు ఉండగా ఏ ఒక్క సంఘ సమావేశంలోను ఆమె ప్రజాసమస్యలపై ఒక్కమాట కూడా మాట్లాడలేదు. దీంతో జడ్పీ సీఈవో సి.ఓబులమ్మ అంతా తానై సమావేశాలను కొనసాగించారు. కాగా.. ఈ నెల 27న జడ్పీ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో జడ్పీ సీఈవో పోలీస్ భద్రతను కోరారు. దీంతో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ప్రత్యేక పోలీస్ బలగాలతో పాటు, ముగ్గురు ఎస్‌ఐలు, ఒక సీఐ విధులు నిర్వర్తించారు. కడప డీఎస్పీ స్టాండింగ్ కమిటీ సమావేశ తీరుపై వాకబు చేసి వెళ్లారు. జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి 9 మంది జడ్పీటీసీలు హాజరుకాలేదు. జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలలో ప్రజాసమస్యలపై అరకొరగా చర్చ సాగించారు. పోరుమామిళ్ల జడ్పీటీసీ ముత్యాల చెన్నయ, కో-ఆప్షన్ సభ్యుడు కరీముల్లా, చక్రాయపేట జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లాలోని ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్‌పై వైసీపీ గురి



- చేజారకుండా జాగ్రత్త చర్యలు
- విందు పేరుతో జడ్పీటీసీలకు బ్రెయిన్ వాష్

కడప రూరల్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): జడ్పీ చైర్మన్ పీఠంపై వైసీపీ గురిపెట్టింది. తమ ఆధీనంలోని చైర్మన్ స్థానం చేజారకుండా ముందు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు శుక్రవారం కడప నగరం ఆలంఖాన్‌పల్లెలోని ఓ ప్రముఖ వైసీపీ నేత నివాసంలో జడ్పీటీసీలకు విందు ఏర్పాటుచేశారు. 47 మంది వైసీపీ జడ్పీటీసీ సభ్యులలో 40 మంది హాజరయ్యారు. వారితో వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథరెడ్డి, మాజీ మంత్రి అంజద్‌బాషా, బద్వేల్ ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, వైసీపీ నేత సతీశ్‌రెడ్డి తదితరులు అరగంట పాటు మాట్లాడారు. 27న జరిగే చైర్మన్ ఎన్నికపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. గత ఏడాది తాడేపల్లిలోని అప్పటి సీఎం క్యాంప్ కార్యాలయంలో జడ్పీటీసీలకు చెప్పిన ప్రకారం చేస్తామని, 27న జరగనున్న జడ్పీ చైర్మన్ ఎన్నికలో బి.మఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డిని గెలిపించాలని సూచించారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి జడ్పీటీసీ సభ్యులందరు ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో మూడు రోజులకు అవసరమయ్యే బట్టలు సర్దుకుని రావాలని చెప్పారు. దీంతో వైసీపీ జడ్పీటీసీ సభ్యులు 23 నుంచి 26వ తేదీ వరకు శిబిరంలోనే ఉండిపోయి 27న జరిగే జడ్పీ చైర్మన్ ఎన్నిక రోజున ప్రత్యక్షం కానున్నారు. అయితే క్యాంప్ ఎక్కడ నిర్వహిస్తామనే విషయాన్ని రహస్యంగా ఉంచారు.

మెడికల్ దుకాణాలపై విజిలెన్స్ దాడులు



కడప మెడికల్ స్టోర్‌లో విజిలెన్స్ తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

కడప క్రైం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ గరుడలో భాగంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఈగల్ డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో శుక్రవారం మందుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ దాడులు కొనసాగిస్తున్నారు. కడప నగరంలోని జనతా మెడికల్ స్టోరులో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి శ్రీనివాసరావు డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ మాధవి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ పర్యవేక్షణలో మాత్రమే నార్కోటిక్ మందులు వినియోగించాల్సి ఉంటుందన్నారు. అయితే కొంతమంది యువత డాక్టర్ లేకుండానే ఈ మత్తు ట్యాబ్లెట్లు కొనుగోలు చేస్తున్నారన్నారు. రోగుల జబ్బుల కోసం వీటిని వినియోగించాలని, అలా కాకుండా యువత వీటిని తీసుకుని మత్తులో పలునేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయంపై మెడికల్ స్టోర్ రెప్‌లకు అవగాహన కల్పిస్తున్నామని, ఎక్కడైనా మత్తుకు సంబంధించి ట్యాబ్లెట్లు విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐలు శంకర్‌రెడ్డి, బాలగంగాధర్‌రెడ్డి, అగ్రికల్చర్ అధికారి బాలగంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్ పర్యటన రద్దు

వేంపల్లె, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈనెల 23న వేంపల్లెకు రావాల్సిన పర్యటన రద్దయిందని పార్టీ వర్గాలు తెలిపాయి. అధికారికంగా పర్యటన ఉన్నట్లు మూడు రోజుల క్రితం వెల్లడి కాగా తాజాగా రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. పర్యటన రద్దుకు కారణాలు తెలియాల్సి ఉంది.

సమర్థవంతమైన పౌరసేవలే లక్ష్యం

- డీఆర్వో విశ్వేశ్వరనాయుడు



కడప కలెక్టరేట్, మార్చి 21(ఆధ్రజ్యోతి): భారతీయ నైతికతలో సమర్థవంతమైన పౌరసేవలను సృష్టించే లక్ష్యంతో ఉద్యోగుల కోసం 'మిషన్ కర్మ యోగి' ఆన్‌లైన్ అభ్యాస వేదికను ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఐజీఓటీ కర్మ యోగి పోర్టల్ నిర్వహణపై అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఒక రోజు శిక్షణ, అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డీఆర్వోతో పాటు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి హజరత్తయ్య హాజరై పోర్టల్ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు హరినాథ్, అన్నిశాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరికి 41 నోటీసులు జారీ

పులివెందుల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి భార్య షబానాపై దాడి కేసులో ఇద్దరికి 41నోటీసులు అందించినట్లు ఎస్‌ఐ చిన్నపెద్దయ్య తెలిపారు. 15వ తేదీన దస్తగిరి అత ని భార్య షబానా తొండూరు మండలంలోని మల్లే ల గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లారు. ఆ సమ యంలో కులుసుం, పర్వీన్ అనే మహిళలు షబా నాపై దాడి చేశారు. షబానా ఇచ్చిన ఫిర్యాదు మేర కు వారిపై కేసు నమోదైంది. దీనికి సంబంధించి అక్కడ ఏం జరిగిందనే విషయాన్ని పులివెందుల డీఎస్పీ మురళినాయక్ ఇప్పటికే దస్తగిరిని పిలిపిం చి విచారించారు. శుక్రవారం తొండూరు పోలీసులు కులుసుం, పర్వీన్‌లకు 41నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని తెలిపారు.

వైవీయూను అత్యున్నతంగా తీర్చిదిద్దుతాం

- ఇన్‌చార్జి వీసీ అల్లం శ్రీనివాసరావు



ఇన్‌చార్జి వీసీగా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు

కడప ఎడ్యుకేషన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): వైవీయూను అత్యున్నత విద్యాసంస్థగా తీర్చిదిద్దుతామని ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. నెల్లూరు విక్రమసింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఉన్న ఆయనకు వైవీయూ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇక్కడంతా మారుమూల పల్లెల నుంచి వచ్చిన పేద విద్యార్థులు చదువుతున్నారని, వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదద్దే బాధ్యత మనపై ఉందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యతలో శిక్షణ ఇస్తామన్నారు. తద్వారా కోర్సు పూర్తిచేసుకుని విద్యార్థి బయటకు వెళ్లగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కాగా.. వీసీకి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ, వైవీయూ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, ప్రొద్దుటూరు వైవీయూ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ జయరామిరెడ్డి, డీన్‌లు, బీఓఎస్ చైర్మన్లు, అన్ని శాఖల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

డ్వామాలో బదిలీలు

కడప ఎన్టీఆర్ సర్కిల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): డ్వామాలో పనిచేస్తున్న సిబ్బందికి శుక్రవారం బదిలీలు నిర్వహించారు. సొంత మండలాలలో పనిచేస్తున్న వారికి, ఐదేళ్లు పూర్తైన వారికి తప్పనిసరిగా బదిలీ చేసే విధంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో కొంత మందికి అనారోగ్య కారణాల రీత్యా బదిలీల నుంచి మనహాయింపు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ బదిలీలలో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగిని చక్రం తిప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆమె చేసేది చిన్న ఉద్యోగం అయినప్పటికి కార్యాలయ కలాపాలలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఏ అధికారి వచ్చిన ప్రతి విషయంలోను ఈమె పెత్తనం తప్పదు అనేవిధంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఎట్టకేలకు ఏడుగురు సిబ్బందికి స్థానచలనం కల్పించారు. కౌన్సెలింగ్‌లో డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ఆనందనాయక్ పాల్గొన్నారు.

ఆగని దందా

- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



పెన్నానదిలో ఇసుకతో తరలిపోతున్న ట్రాక్టర్లు

జమ్మలమడుగు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు, మైలవరం పెన్నానది పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా దందా జోరుగా సాగుతోంది. మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామం పక్కన పెన్నానదిలో గత ఏడాది జూలై నుంచి ప్రతిరోజు ఇసుక అక్రమంగా తరలిపోతోంది. అలాగే వేపరాల జమ్మలమడుగు వెళ్లే బైపాస్‌రోడ్డు వద్ద పెన్నానదిలో ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేదు. జమ్మలమడుగు మండలంలోని పెన్నానదిలో ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు. ప్రస్తుతం దొమ్మరనంద్యాల గ్రామం ప్రధాన రోడ్డుకు పక్కన ఏటిలో ఇసుక ఖాళీ అయింది. శుక్రవారం మిట్టమధ్యాహ్నం పెన్నానదిలో గుడారాలు వేసుకుని మరీ ఇసుకను లోడ్ చేస్తున్నారు. స్థానికంగా ఉన్నవారు ఇసుక అక్రమ రవాణాకు ఏజెంట్‌గా ఉన్నారని అంటున్నారు. అక్కడ గ్రామ పంచాయతీకి సంబంధించినవారే ఇసుక తవ్వకాలను ముందుండి జరుపుతున్నట్లు బహిరంగ ఆరోపణలున్నాయి. ఆంధ్రజ్యోతి పెన్నానదిలోకి వెళ్లగానే కొందరు కూలీలు ఇసుక గంపలు వదిలి ఇంటిదారి పట్టారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇసుక తోడేళ్ల గుంపులు పెన్నానదిని చుట్టుముట్టాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇక్కడి పెన్నానదిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఇసుకను లోడ్ చేసే కూలీలకోసం పెన్నానదిలో ఏర్పాటు చేసిన గుడారం

పోలీసులకు సేవా పతకాలు

కడప క్రైం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తెలుగు నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని సేవా పతకాలకు ఎంపిక చేశారు. పోలీసు విభాగంతో పాటు బెటాలియన్, ఫైర్, ఏసీబీ, ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న వారికి ఈ పతకాలు లభించాయి. మహోన్నత సేవా పతకానికి హెడ్‌కానిస్టేబుల్ నాగలక్షుమయ్య, ఏసీబీలో ఏఎస్సైగా పనిచేస్తున్న మనోహర్‌వర్మ ఎంపికయ్యారు. ఉత్తమ సేవా పతకానికి కడప ఏఎస్‌ఐ శివశంకరయ్యను, ఆర్‌ఎస్‌ఐ వై.రమణారెడ్డిని, కడప బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రాజేశ్వరప్పను ఎంపిక చేశారు. అలాగే సేవా పతకాలకు సీఐలు ఎం.నాగభూషణం, అనిల్‌కుమార్, ఆర్‌ఎస్‌ఐలు రామ్మోహన్, సుబ్బరాయుడు, ఏఎస్‌ఐలు శేషశయనరావు, మురళీయాదవ్, హెడ్‌కానిస్టేబుళ్లు వెంకటరమణయ్య, వెంకటరత్నం, చక్రపాణి, సుబ్బారెడ్డి, నాగార్జునయ్య, లక్షుమయ్యను ఎంపిక చేశారు. వీరితో పాటు ఎస్‌ఐ సుబ్బరాయుడు, కానిస్టేబుళ్లు సునీల్, గురవయ్య సేవా పతకాలకు ఎంపికయ్యారు.

అగ్నిమాపక శాఖలో ఉత్తమ సేవా పతకానికి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ధర్మారావు, సేవా పతకానికి లీడింగ్ ఫైర్‌మాన్‌లు వి.సుబ్బయ్య, మహబూబ్‌బాషా ఎంపికయ్యారు. నవంబరు 1వతేదీన రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా వీరు పతకాలు అందుకోనున్నారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (శనివారం సాయంత్రం)	సెహరీ (ఆదివారం ఉదయం)
కడప	6.31	5.03
ప్రొద్దుటూరు	6.32	5.07

మారనున్న ఇంటర్ విద్య



- వచ్చే విద్యా సంవత్సరం నుంచి మార్పులు
- జేఈఈ, ఎంసెట్‌పై ప్రత్యేక దృష్టి



కడప ఎడ్యుకేషన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్య కొత్త బాట పట్టనుంది. ఇకపై రెగ్యులర్ తరగతులతో పాటు ఎంసెట్, జేఈఈకి విద్యార్థులను సిద్ధం చేయనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యలో మార్పులు, చేర్పులకు ప్రభుత్వ శ్రీకారం చుడుతోంది. ఇప్పటి వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు ముగిసిన తర్వాత ప్రభుత్వ కళాశాలలకు సెలవులు ఇస్తున్నారు. జూన్ 1 నుంచి కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభిస్తున్నారు. సెలవుల్లో ప్రైవేటు కళాశాలలు మాత్రం ప్రవేశాలు, తరగతులు నిర్వహిస్తుండేవి. దీనితో ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలు తగ్గిపోతున్నాయి. ప్రైవేటు విద్యార్థులతో పోల్చితే ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నారు. దీనిని అధిగమించడానికి ఈసారి ఏప్రిల్ 1 నుంచే ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభించనున్నారు. ఈనెల 31వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు ఉన్నాయి.

ఎలాగంటే..

ఏప్రిల్ 7 నుంచి ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించనున్నారు. పదో తరగతి పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ తీసుకోవచ్చు. ఏప్రిల్ 23 వరకు తరగతు లు, ప్రవేశాలు నిర్వహిస్తారు. అదేనెల 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు సెలవులు ప్రకటించారు. మళ్లీ జూన్ 2 నుంచి యథావిధిగా తరగతులు ప్రారంభమవుతాయి. దీనివల్ల ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలు మెరుగుపడే అవకాశం ఉంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తారు. మొత్తం సిలబస్‌ను డిసెంబరు 31 కంటే ముందే పూర్తిచేసి తర్వాత రివిజన్ ప్రారంభిస్తారు. అదేవిధంగా ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జేఈఈ, ఎంసెట్‌లకు శిక్షణ ఇవ్వాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అకడమిక్ తరగతులు నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 5 గంటల వరకు జేఈఈ, ఎంసెట్‌కు సంబంధించిన శిక్షణ ఇస్తారు.

జిల్లాలో ఇలా..

జిల్లాలో ప్రభుత్వ కళాశాలలు 20, మోడల్ స్కూల్స్ 3, కస్తూరిబా జూనియర్ కళాశాలలు 11 ఉన్నాయి. వీటితో పాటు హైస్కూల్ ప్లస్ కళాశాలలు 14, ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలలు 5, ఒకేషనల్ కళాశాలలు 8 కలిపి మొత్తం 78 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ఏటా 17వేల మంది వరకు చేరుతుంటారు. వచ్చే నెల నుంచే ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ మొదలుపెట్టడం వల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అధ్యాపకులు అంచనా వేస్తున్నారు.

విద్యార్థులకు ఉపయోగకరం..



ఏప్రిల్ 1వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరం. ప్రైవేట్ విద్యార్థులతో పోటీపడి చదివే అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 7వ తేదీ నుంచి ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ ఏడాది అడ్మిషన్లు పెరుగుతాయి. జేఈఈ, ఎంసెట్‌లో శిక్షణ ఇవ్వడం వలన జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు కూడా పోటీ పడేందుకు అవకాశం ఉంటుంది.

- బండి వెంకటసుబ్బయ్య, ఆర్ఐవో

కలెక్టరేట్‌లో పోలీసుల మాక్ డ్రిల్



కలెక్టరేట్‌లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసులు

రాయచోటి(కలెక్టరేట్), మార్చి21(ఆంధ్రజ్యోతి): బాంబు బెదిరింపు వస్తే ఎలా స్పందించాలనే అంశంపై శుక్రవారం సాయంత్రం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. హుటాహుటిన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న పోలీసులు, ఉద్యోగులను బయటకు పంపి కార్యాలయంలో అణువణువు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ చలపతి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు ఎలా వ్యవహరించాలన్న అంశంపై ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు సహాయపడతాయన్నారు. అనంతరం బాంబు బెదిరింపు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు పోలీసులకు ప్రజలు సహరించాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వీజే రామకృష్ణ, సీఐలు, ఎస్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు, ఏఆర్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబు స్క్వాడ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

బి.కొత్తకోట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట మండలంలోని గోళ్లపల్లె పంచాయతీ పరిధిలోని కనికలతోపు వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(60) మృతి చెందాడు. గుర్తుతెలియని వాహనం అతని కాళ్లమీదుగా వెళ్లడంతో తీవ్రంగా గాయపడి వృద్ధుడు మృత్యువాత పడ్డాడు. సమాచారం అందుకున్న బి.కొత్తకోట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జీవన్‌గంగనాథ్ బాబు తెలిపారు.

కృష్ణ జింకలకు గడ్డుకాలం దాపురించింది. అడవుల్లో మేత...నీటి లభ్యత లేకపోవడం వాటి మనుగడకు శాపంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలు, కుక్కల బారిన పడి ఏటా వంద దాకా ప్రాణాలు కోల్పోతున్నాయి. రాష్ట్ర అధికారిక జంతువైన కృష్ణ జింకల సంఖ్య ఈ ప్రాంతంలో విపరీతంగా పెరుగుతున్నా తగిన వసతులు కల్పించడంలో అటవీశాఖ అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు విన్పిస్తున్నాయి. అడవుల్లో ఉన్న జల వనరులు అడుగంటి పోతుండగా.. దుస్థితికి చేరిన తొట్టెలలో నీరు నిలవడం లేదు. మేత కూడా కరువైంది. ఫలితంగా జింకలు మేత, నీరు వెతుక్కుంటూ వస్తూ ప్రాణాలు కోల్పోతున్నాయి.. ప్రస్తుతం వేసవి ముంచుకొస్తుండడంతో అడవుల్లో నీరు దొరక్క జింకలు దాహంతో అలమటించి మృత్యువాత పడే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.



సంద్ర అడవిలో ఎండిపోయిన పాపన్న కుంట





రోడ్డు ప్రమాదం, కుక్కలబారిన పడి మృతి చెందిన జింకలు (ఫైల్‌ఫొటోలు)

కృష్ణ జింకకు గడ్డుకాలం!

- మేత, నీటి కోసం జనారణ్యాలకు..
- రోడ్డు ప్రమాదాలు.. కుక్కల బారిన పడి మృతి
- అడవుల్లో అడుగంటిన జలవనరులు..
- దుస్థితిలో సాసర్‌పిట్‌లు, బోర్లు
- వేసవిలో జటిలం కానున్న నీటి సమస్య..

ములకలచెరువు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె నియోజవర్గంలోని ములకల చెరువు, పెద్దతిప్పసముద్రం, బి.కొత్తకోట, తంబళ్లపల్లె మండలాల్లో జింకలు మందలు మందలుగా సంచరిస్తూ ఉంటాయి. ప్రస్తుతం వీటి సంఖ్య సుమారు 30 నుంచి .40వేల వరకు ఉండవచ్చని అటవీశాఖ అధికారుల అంచనా.. ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద తిప్పసముద్రం మండలాల్లో సంద్రడివి, కను గొండ, నల్గొండ, మొతుకుమల రిజర్వు ఫారెస్టు 3,204 హెక్టార్లలో విస్తరించి ఉంది. ఈ రిజర్వు ఫారెస్టులో జింకల సంచారం అత్యధికంగా ఉంది. కొన్నేళ్ళుగా నిర్వహణ లేకపోవడంతో అటవీ ప్రాంతంలోని కుంటలు, చెలమలు పూడిపోయి వాటిలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. వర్షాలు సక్రమంగా కురవకపోవడం, ఎండల తీవ్రత కారణంగా ప్రతి ఏటా ఆడవుల్లోని నీటి వనరులు వట్టిపోతున్నాయి. దీనికి తోడు మేత దొరడం కష్టంగా మారింది. దీంతో జింకలు ఆడవులను వదిలి పొలాల వద్దకు పొలాల వద్దకు వస్తున్నాయి. ఈ క్రమంలో రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురై, కుక్కల బారిన పడి మృత్యువాత పడుతున్నాయి. ములకలచెరువు మండల పరిధిలోని అటవీప్రాంతం సమీపంలో 20 కిలో మీటర్లకు పైగా ముంబాయి - చెన్నై జాతీయ రహదారి ఉంది. పెద్దతిప్పసముద్రం మండలంలో 30 కిలో మీటర్లు, బి.కొత్తకోటలో 15 కిలో మీటర్లు, తంబళ్ళపల్లె మండలంలో 15 కిలోమీటర్లుదాకా అటవీ ప్రాంతానికి ఆనుకుని రోడ్లు ఉన్నాయి. మేత, నీటి కోసం వచ్చిన వన్యప్రాణులు రోడ్డు దాటే క్రమంలో వాహనాల కింద పడి ఏటా 60 నుంచి వంద వరకు ప్రాణాలు వదులుతున్నాయి. గ్రామ పరిసరాల్లోకి వస్తే కుక్కలు దాడి చేసి చంపేస్తున్నాయి. పొలాల్లో మోతాదుకు మించి వాడుతున్న క్రిమిసంహారక మందులు కూడా జింకల ప్రాణాలు తీస్తున్నా యి. .



సంద్రఅడవిలో నిరుపయోగంగా మారిన చేతి పంపు, సాసర్‌పిట్

నీటి తొట్టెలున్నా...

సంద్రడివి రిజర్వు ఫారెస్టులో వన్యప్రాణులు, జింకలకు తాగునీటి వసతి కల్పించేందుకు అటవీశాఖ 12 నీటి తొట్టెలు ఏర్పాటు చేసింది. ఈ తొట్టెలన్నీ దెబ్బతినడంతో, నీరు నిలువ ఉండడం లేదు. అడవిలోని చేతి పంపు చెడిపోయి ఏళ్ళు గడుస్తున్నా మరమ్మతులు చేయించలేదు. పాపన్న కుంట పూడికతో నిండి పోయింది. కనుగొండ, నల్గొండ, మొతుకుమల అడవుల్లో ఉన్న నీటి వనరులు కూడా వట్టిపోతున్నాయి.

ముందు చూపు లేకే..

జింకల సంరక్షణలో అటవీశాఖ ఉన్నతాధికా రుల చొరవ కరువైంది. ప్రధానంగా ములకల చెరువు సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద, పెద్ద తిప్పసముద్రం మండలం కందకూరు సమీపంలో జింకలు తిరిగే ప్రాంతమని.. వాహనాలు నెమ్మదిగా వెళ్ళాలని సూచిస్తూ పదేళ్ల క్రితం బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ బోర్డులపై అక్షరాలు కనిపించడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి జింకలు సంచరించే ప్రాంతాల్లో నీటి తొట్టెలు ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా నీటిని నింపాలి. వర్షాకాలంలో మేత బీళ్లలో విత్తనాలు చల్లించాల్సి ఉంది. లేదంటే భవిష్యత్తులో వీటి సంఖ్య తగ్గిపోయే ప్రమాదం లేకపోలేదు.



ములకలచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బోర్డుపై చెరిగిపోయిన అక్షరాలు

తొట్టెల్లో నీరు నిలవడం లేదు



సంద్రడివిలో అటవీశాఖ ఏర్పాటు చేసిన తొట్టెల్లో నీరు నిలవడం లేదు. వర్షం కురిసినా, ట్యాంకర్లతో నీరు పట్టినా గంటల వ్యవధిలో ఇమిరిపోతున్నాయి. ప్రస్తుతం ఉన్న నీటి తొట్టెలకు మరమ్మతు లతో పాటు, మరిన్ని నిర్మిస్తే బాగుంటుంది.

- ఆంజనేయులు, దారంవాండ్లపల్లె, గొర్రెల కాపరి

నీటి కొరత లేకుండా చూస్తున్నాం



వేసవిలో కొరత లేకుండా నీటి వసతి కల్పిస్తాం. ప్రస్తుతం కూడా సాసర్ పిట్స్‌లో నీరు నింపుతున్నాం. ఎక్కడైనా తొట్టెలు మరమ్మతులకు గురైవుంటే తక్షణం బాగు చేయాలని ఆదేశించాం. అడవులు, కొండలకు నిప్పు పెడితే చర్యలు తప్పవు.

-జయప్రసాదరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, మదనపల్లె

27నుంచి దక్షిణ భారత ప్రాంతీయ వ్యవసాయ ప్రదర్శన

కలికిరి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గుంటూ రు వ్యవసాయ వర్సిటీ లాం ప్రాంగణంలో ఈ నెల 27 నుంచి 29 వరకూ దక్షిణ భారత ప్రాంతీయ వ్యవసాయ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఆచార్య ఎన్జీ రంగా, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రదర్శనలో ఏపీ, తెలంగాణా, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, కర్ణాటక మరియు లక్షద్వీప్ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రైతులు, రైతు సహకార సంఘాలు, ఎన్జీవోలు పాల్గొననున్నారు. ప్రదర్శనలకు సంబంధించి 200 పైగా విభాగాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో నూతన వంగడాల ప్రదర్శన, నూతన సాంకేతిక పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, వ్యవసాయ యాంత్రీ కరణ, ఉద్యాన, పాడి, మత్స్య రంగాల్లో నూతన సాంకేతికతల ఆవిష్కరణలుంటాయి. ఆసక్తి ఉన్న అన్నమయ్య జిల్లాలోని రైతులు పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నారు. కేవీకే సమన్వయంతో ఈ ప్రదర్శనకు రైతులు హాజరు కావచ్చు. ఈ లోగా 8008500320నంబరును సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవడం తోపాటు వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

ఉపాధి ఏపీవోల బదిలీ

మదనపల్లె టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లాలో ఉపాధి హామీ పథకంలో ఏపీవోలుగా పనిచేస్తున్న పలువురి ని ఉన్నతాధికారులు బదిలీ చేసినట్లు తెలిసింది. దీర్ఘకాలంగా ఒకే మండలంలో పనిచేస్తున్న ఏపీవోలకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేశారు. వీరిలో మదనపల్లె ఏపీవో సుబ్రమణ్యంను కురబలకోటకు, కురబలకోట ఏపీవో వెంకటేశ్వరను బి.కొత్తకోటకు, బి.కొత్తకోట ఏ పీవో మంజులను కలికిరికి, పెద్దమండ్యం ఏపీవో మురళీమోహన్‌ను చిన్నమండ్యంకు, కలికిరి ఏపీవో సు జాతను కలకడకు, కలకడ ఏపీవో చెన్నకేశవులను మదనపల్లె మండలానికి బదిలీ చేశారు. వీరబల్లి మండలం ఏపీవో నాగరాజను చిట్వేలికి, చిట్వేలి మండలం ఏపీవో చంద్రకళను వీరబల్లికి, రామాపురం మండలం ఏపీవో సురేంద్రరెడ్డిని పెద్దమండ్యం కు బదిలీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. శనివారం జిల్లా వ్యాప్తంగా ఫారంపాండ్ల గ్రౌండింగ్ పనులు ప్రారంభం కానున్న క్రమంలో ఈ బదిలీ ఉత్తర్వులను తాత్కాలికంగా ప్రకటించలేదని సమాచారం. మరో రెండు రోజుల్లో ఈ బదిలీల ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం ఉంది.

సోమవరం గ్రామ సర్వేయర్‌పై సస్పెన్షన్ వేటు

వీరబల్లి, మార్చి21(ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమవరం గ్రామ సర్వేయర్ రాఘవేంద్రపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈయన విధుల పట్ల అలసత్వం వహించడంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేకు హాజరు కాకపోవడంలేదని అధికారులు కలెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో సస్పెన్షన్ చేస్తూ విడుదల చేసిన ఉత్తర్వులు శుక్రవారం వీరబల్లి తమ కార్యాలయానికి అందినట్లు తహసీల్దార్ వెంకటేశు తెలిపారు.

గాలివీడు గ్రామ పంచాయతీకి రూ.43.90 లక్షల ఆదాయం

గాలివీడు, మార్చి21(ఆంధ్రజ్యోతి): వారాంతపు సంతలో సెస్సు వసూలు హక్కులకు శుక్రవారం నిర్వహించిన వేలం ద్వారా గాలివీడు గ్రామ పంచాయతీకి రూ.43.90 లక్షల ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులునాయక్, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ తెలిపారు. కూరగాయల సంత రూ.14.3 లక్షలకు కే.గంగాధర్‌నాయుడు, పశువుల సంత రూ.23.56 లక్షలకు కే. బాలప్పనాయుడు, బస్టాండు గేటు రూ.6.31 లక్షలకు కే. గంగాధర్‌నాయుడు దక్కించుకున్నట్లు తెలిపారు.

ఐపీ పెట్టినా వేధింపులు ఆగలేదు

● రుణదాతలకు వినూత్న రీతిలో బాధితుడి వినతి



వడ్డీ వ్యాపారులకు విజ్ఞప్తి చేస్తూ పెట్టిన బ్యానర్

రైల్వేకోడూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): అప్పులబాధ భరించలేక ఐపీ పెట్టినా వడ్డీ వ్యాపారుల నుంచి వేధింపులు ఆగలేదని శుక్రవారం రైల్వే కోడూరు పట్టణంలోని లక్ష్మీప్యారడైజ్ సినిమా హాలు సమీపంలో ఉన్న ఓల్డ్ ఐరన్ మార్ట్ యజమాని మోహన్‌రాజు వినూత్న ఆందోళన చేశారు. మోహన్‌రాజు కథనం మేరకు.. ఐపీ పెట్టినా వడ్డీ వ్యాపారులకు అధిక వడ్డీలు చెల్లించినా వారు తీవ్రంగా వేధిస్తున్నారని, గతంలో చాలా మంది వడ్డీ వ్యాపారులకు సక్రమంగా డబ్బులు చెల్లించినా తనను విడిచి పెట్టకుండా వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తన దుకాణం వద్ద బ్యానర్ పెట్టి వడ్డీ వ్యాపారులకు ఇంక అసలు, వడ్డీ డబ్బులు చెల్లించలేనని, తన ఆరోగ్య పరిస్థితి సక్రమంగా లేదని, మానసికంగా ఆందోళన చెందుతున్నట్లు బ్యానర్‌లో పేర్కొన్నాడు. వడ్డీ వ్యాపారులు తనను ఇంకా వేధిస్తే ఆత్మహత్య తప్ప వేరే మార్గం కనిపించలేదని అప్పులు ఇచ్చిన వారికి విజ్ఞప్తి చేశాడు. పోలీసులు దీనిపై స్పందించి వడ్డీ వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేయాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

ఆకతాయి చర్యకు మర్రి వృక్షం దగ్ధం



దగ్ధమవుతున్న మర్రిచెట్టు

గుర్రంకొండ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆకతాయిలు నిప్పంటించడంతో దశాబ్దాల నాటి భారీ మర్రి వృక్షం అగ్నికి ఆహుతైంది. స్థాని కులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని మర్రిమాకుల పల్లెకు పశ్చిమాన కోట ఉంది. ఈ కోటలో పురాతనమైన భారీ వృక్షాలున్నాయి. ఇలాంటి వాటిలో ఓ మర్రివృక్షం తొర్రలో ఓ వ్యక్తి చెత్తవేసి నిప్పంటించాడు. ఈ నిప్పు రవ్వలు అంటుకొని మొద్దు మొత్తం కాలిపోవడంతో భారీ వృక్షం బూడిదగా మారింది. వినాయక చవితి, సంక్రాంతి పండుగ ల రోజున గ్రామస్థులు ఈ వృక్షం వద్ద పూజలు చేసేవారని ప్రజ లు చెబుతున్నారు. ఈ విష యం అధికారులకు తెలిపినా పట్టిం చుకోలేదని రైతులు, ప్రజ లు వాపోతున్నారు.

ఆటో బోల్తా.. 8 మందికి గాయాలు

కలికిరి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కూలీలతో వెళుతున్న ఒక ఆటో బోల్తా పడటంతో 8 మంది గాయపడ్డారు. కలికిరి పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోళ్ళతోపు వడ్డెపల్లెకు చెందిన మహిళా కూలీలు శుక్రవారం ఉదయం కేవీ పల్లె మండలంలోని తిమ్మాపురానికి ఆటోలో బయలుదేరారు. మార్గమధ్యంలో కుక్కలు అడ్డు రావడంతో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో గాయపడిన వారికి స్థానిక ఆసుపత్రిలో వైద్యం చేశారు. తీవ్రంగా గాయపడిన గంగులమ్మ, వెంకటలక్ష్మి, సరస్వతి, లోకేశ్‌ను మెరుగైన వైద్యం కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వల్పంగా గాయపడిన వారిలో ఈశ్వరమ్మ, మంగమ్మ, గంగాదేవి, లక్ష్మీదేవి ఉన్నారు. కలికిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ షాపులపై దాడులు

రాజంపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పలు మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. జాతీయ స్థాయిలో నిషేదించిన మందులను అమ్ముతున్నారా అనే అంశాన్ని అన్ని షాపుల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు పదికి పైబడి షాపుల్లో ఉన్న మందులన్నింటిని క్షుణ్ణంగా ఆరా తీశారు. అందుకు సంబంధించిన బిల్లులను కూడా పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్త తనిఖీ ల్లో భాగంగా ఈ దాడులు నిర్వహించారు.

టిప్పర్, కంటైనర్ లారీ ఢీ

- టిప్పర్ డ్రైవర్ మృతి
- కంటైనర్ లారీ డ్రైవర్ పరిస్థితి విషమం





కంటైనర్ లారీని ఢీకొన్న టిప్పర్, (ఇన్‌సెట్) శివ మృతదేహం

పుల్లంపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : కంటైనర్ లారీ, టిప్పరు ఢీకొన్న ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ మృతి చెందగా కంటైనర్ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. రాజంపేట మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన చీమకుర్తి శివ(35) టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. శుక్రవారం మంగంపేట నుంచి రాజంపేటకు టిప్పర్‌లో వెళుతూ ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే యత్నంలో మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో గుజరాత్ నుంచి చెన్నై వెళుతున్న కంటైనర్ లారీని బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో శివ అక్కడికక్కడే మృతి చెందగా కంటైనర్ డ్రైవర్ పాండు తీవ్రంగా గాయపడ్డారు. ఏఎస్పీ రామ్‌నాథ్‌హెగ్డే, రూరల్ సీఐ రమణ, పుల్లంపేట ఏఎస్‌ఐ పిచ్చయ్య తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ కంటైనర్ డ్రైవర్‌ను రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తిరుపతికి తరలించారు. టిప్పర్‌లో ఇరుక్కుపోయిన శివ మృతదేహాన్ని ఎక్స్‌కవేటర్ సాయంతో వెలికితీసి రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా రెండు భారీ వాహనాలు రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో దాదాపు 3 గంటల సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఏఎస్పీ, సీఐలు, ఏఎస్‌ఐలు ఎక్స్‌కవేటర్‌ల సాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పుడమి మార్ట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

● నవీన్ మృతిపై విచారణ చేయండి ● మార్ట్ ముందు మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా



కిసాన్ మార్ట్ ముందు మృతదేహంతో ఆందోళన చేస్తున్న నవీన్ కుటుంబసభ్యులు,

తంబళ్లపల్లె, మార్చి 21(ఆంధ్రజ్యోతి): తమ బిడ్డ మృతికి కారకులైన పుడమి కిసాన్ మార్ట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడు నవీన్‌కుమార్ కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్తులు శుక్రవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తంబళ్లపల్లె పుడమి కిసాన్ మార్ట్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న నవీన్‌కుమార్ (24) గురువారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. నవీన్ మృతదేహానికి శుక్రవారం జిల్లా వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం పుడమి మార్ట్ ముందు రోడ్డుపై మృతదేహంతో బైఠాయించారు. మార్ట్ మేనేజరు కృషమూర్తి అవకతవకలకు పాల్పడి, ఈ మోసాన్ని తమ బిడ్డపై మోపడంతోనే.. నింద పడలేక నవీన్ మృతి చెందాడన్నారు. సుమారు 40 గంటలు పైనా గడుస్తున్నా తప్పు చేసిన వారిని ఎందుకు అరెస్టు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ నేతలు మృతుడి కుటుంబ సభ్యులకు మద్దతు తెలిపారు. అనంతరం తంబళ్లపల్లె-మదనపల్లె రహదారిలోని మూడు రోడ్ల కూడలిలో రోడ్డుపైనే టెంటు వేసుకుని బైఠాయించారు. దీంతో మూడు రోడ్ల కూడలిలో సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది.

ఆదుకుంటాం: టీడీపీ ఇన్‌చార్జి

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరిపల్లె జయచంద్రారెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్‌ఐ లోకేష్ రెడ్డితో కలసి, నవీన్ కుటుంబీకులతో మాట్లాడారు. సీఐ లక్ష్మన్నతో ఫోన్లో మాట్లాడి కేసు పురోగతిని ఆరాతీశారు. వెంటనే సమగ్ర విచారణ చేసి కేసు పరిష్కరించాలని కోరారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. దీంతో శాంతించిన మృతుడి కుటుంబసభ్యులు, బంధువులు ధర్నాను విరమించారు. అనంతరం నాయకులతో కలసి నవీన్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తిపై దాడి



దాడిలో గాయపడిన వెంకట రమణ

లక్కిరెడ్డిపల్లె, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తిపై భార్య కుటుంబ సభ్యులు కొడవలితో దాడిచేశారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని పందిళ్లపల్లె పంచాయతీ జే వడ్డెపల్లెకు చెందిన పసుపుల వెంకటరమణ భార్య ఈశ్వరమ్మకు గతంలో ఆమె మేనమామతో వివాహమైంది. ఆయన ద్వారా ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తరువాత వెంకటరమణ ఈశ్వరమ్మను తీసుకెళ్లి పెళ్లి చేసుకున్నాడు. తర్వాత చాలా కాలం వరకూ వేరే ప్రాంతానికి వెళ్లి జీవించారు. ఈ మధ్యనే వారు తమ స్వగ్రామానికి తిరిగి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె పిల్లలు తమ అమ్మను తమకు కాకుండా చేశాడన్న కక్షతో అవ్వతాతతో కలసి కొడవలితో దాడి చేసి గాయపరిచారు ఈ మేరకు గ్రావస్తులు 108 వాహనానికి ఫోన్‌చేసి క్షతగాత్రుడిని లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్‌కు తరలించినట్లు డాక్టర్లు తెలిపారు. ఏఎస్‌ఐ మస్తాన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికులను విచారణ చేసిన అనంతరం గాయపరచిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవీంద్ర తెలిపారు.

రేషన్ కార్డుదారుల ఈకేవైసీ పూర్తి చేయండి

● రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లకు ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ధనంజయులు

మదనపల్లె, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డులోని సభ్యుల ఈకేవైసీ పూర్తి చేయాలని తహసీల్దార్ ధనంజయులు ఆదేశించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సీఎస్ డీటీ ఎన్.ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో రేషన్‌డీలర్లు, ఎండీయూలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ లబ్ధిదారులకు ఇదివరకే, డీలర్లు ఈకేవైసీ చేశారని, ఇంకా మిగిలిన కొందరికి కూడా ఆ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రేషన్ షాపులవారీ లబ్ధిదారుల జాబితా ఇచ్చామని, వాటిని రేషన్ డీలర్లు, ఎండీయూలు సంయుక్తంగా 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈకేవైసీ చేసుకోని సభ్యులకు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, రేషన్ కూడా నిలిచిపోయే ప్రమాదముందన్నారు. రేషన్ పంపిణీ చేసే ఈ-పాస్‌మిషన్, జీఎస్‌డబ్ల్యూఎస్ మొబైల్‌యాప్ లేదా సమీప సచివాలయంలో చేసుకోవచ్చన్నారు. రేషన్ సరుకులను కార్డుదారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఇందులో ఎక్కడైనా అక్రమాలు, పొరపాట్లు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలోని మదనపల్లె పట్టణం, రూరల్‌లో ఇంకా ఈకేవైసీ చేసుకోని 19వేల మంది సభ్యులు ఉన్నారని, వారందరికీ సకాలంలో ఆ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇది ఉద్యోగం కాదని, సేవగా భావిస్తూ, ఇదే తరహాలో అక్రమాలు, చెడ్డపేరుకు అవకాశం లేకుండా పని చేయాలని తహసీల్దార్ కోరారు. అనంతరం సీఎస్‌డీటీ ఎన్.ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ డీలర్లకు దీర్ఘకాలంగా షాపునకు సంబంధించి రికార్డుల పరంగా ఏదైనా పనులు, ఇబ్బం ది ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. ఇదే తరహాలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ జిల్లాలోనే మదనపల్లెను ప్రథమ స్థానంలో నిలపాలని సీఎస్‌డీటీ కోరారు. సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఎస్.మౌలాలి, ఎస్.ఇమాంఖాసీం, సుధీర్‌బాబు, రామచార్లపల్లె కృష్ణమూర్తి, జె.మురళి, వై.అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

గంగజాతరలో అల్లర్లు సృష్టిస్తే చర్యలు

● మదనపల్లె డీఎస్పీ కొండయ్యనాయుడు



గంగజాతర కమిటీ సభ్యులు, ముస్లిం మతపెద్దలతో మాట్లాడుతున్న మదనపల్లె డీఎస్పీ కొండయ్యనాయుడు

పెద్దతిప్పసముద్రం మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న నడివీధి గంగమ్మ జాతరలో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మదనపల్లె డీఎస్పీ కొండయ్యనాయుడు వెల్లడించారు. శుక్రవారం ఆయన పెద్దతిప్పసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో జాతర కమిటీ సభ్యులు, ముస్లిం మతపెద్దలతో శాంతిసమావేశం నిర్వహించారు. గంగజాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తామని, అసాంఘిక కార్యక్రమాలు, గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతరలో జరిగే ఆనవాయితీ కార్యక్రమాలను ఎప్పటి లాగే చేసుకోవాలని, మతాలను రెచ్చగొట్టే కార్యక్రమాలను చేయరాదన్నారు. గంగజాతరలో డీజేలు, రికార్డింగ్ డ్యాన్స్‌లు నిర్వహిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. అవాంఛనీయ సంఘటనలు సంభవిస్తే కమిటీ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కమిటీ సభ్యులు బ్యాడ్జీలు ధరిస్తే ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు పోలీసులు గుర్తించేందుకు ఉపయోగపడుతుందన్నారు. జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు కమిటీ సభ్యులు పోలీసులకు టచ్‌లో ఉండాలన్నారు. కార్యక్రమంలో మొలకలచెరువు సీఐ లక్ష్మన్న, మండల తహసీల్దార్ శ్రీరాములునాయక్, ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, స్థానిక ఎస్‌ఐ హరిహరప్రసాద్‌తో పాటు స్థానిక గంగజాతర నిర్వహించే కమిటీ సభ్యులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

పోషణ వాటికలు..



- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకు, కూరగాయల పెంపకం
- చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య రక్షణ

అంగన్‌వాడీ కేంద్రంలో సాగులో ఉన్న తోట



పండించిన ఆకుకూరలను గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సీడీపీవో అరుణకుమారి(ఫైల్)

పోషకాలు తాజాగా...

ప్రొద్దుటూరు రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పోషకాహార లోపంతో ఉన్న చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా ఉంటోంది. వీరి ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రత్యేక కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో సేంద్రీయ పద్ధతిలో ఆకుకూరలు, కూరగాయలను పండించి అందజేయాలనే ఉద్దేశ్యంతో పోషణ వాటికలు ఏర్పాటు చేసింది. సాగుకు రూ.10వేల రూపాయల చొప్పున మంజూరు చేస్తోంది.

ప్రొద్దుటూరు రూరల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల్లో మొత్తం 135 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో రెండు విడతలుగా 54 పోషణ వాటికలు ఏర్పాటు చేశారు. ఇందులో గోంగూర, మెంతి ఆకుకూరలు, ముల్లంగి, టమోట, మునగ, బొప్పాయి, దానిమ్మ, శీతాఫలం, అరటి, ఉసిరి వంటి మొక్కలు సాగు చేస్తున్నారు. ఇక్కడ పండించే ఆకుకూరలు, కూరగాయలను అంగన్వాడీలోని చిన్నారులకే కాదు, వారి తల్లులకు, గర్భిణులకు తాజాగా ఆహారంగా పంపిణీ చేస్తున్నారు.

పోషణ వాటికలు కొనసాగిస్తున్నాం..

గ్రామీణ ప్రాంతాల్లో సొంత భవనాలు ఉన్న చోట పోషణ వాటికలను కొనసాగిస్తున్నాం. విత్తనాలు అంగన్‌వాడీ కార్యకర్తలే తెచ్చుకుని కూరగాయలు, ఆకుకూరలు ప్రకృతి పద్ధతిలో పండిస్తున్నారు. స్థలం కొరత ఉన్న ప్రాంతాల్లో డబ్బాలు, కుండీలల్లో మొక్కల పెంచే యోచన చేస్తున్నాం.

-అరుణకుమారి, ఐసీడీఎస్ సీడీపీవో, ప్రొద్దుటూరు రూరల్

మూడు శాఖల సిబ్బంది అనుసంధానం..

ఈ పథకం అమలుకు మూడు శాఖలకు సంబంధించిన సిబ్బందిని ప్రభుత్వం అనుసంధానం చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది స్థల సేకరణ చేసిన అనంతరం ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో భూమిని శుభ్రం చేసి మడులు ఏర్పాటు చేస్తారు. స్థలం కొద్దిగా ఉన్న ప్రాంతాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలే ఈ పనిని పూర్తి చేస్తు న్నా రు. సేంద్రియ వ్యవసాయ సిబ్బంది పర్యవేక్షణలో విత్తనాలు పెట్ట డం, అవసరమైన సేంద్రియ ఎరువులు, కషాయం తయారు చేసి అంగన్‌వాడీ సిబ్బందికి అందజేస్తున్నారు. దీంతో నాణ్యమైన పంట పండించి కేంద్రాలకు వచ్చే వారికి ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తారు.

నిత్యకృత్యంలా..

పోషణ వాటికల్లో అప్పుడప్పుడు కాకుండా ఎల్లప్పుడూ కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తుంది. దానికి అనుగుణంగానే ఒక పంట ముగిసాక వదిలేయకుండా మళ్లీ నేలలో మట్టిని తిరగబెట్టి విత్తనాలు చల్లుతున్నారు. ఆకుకూరలు సాగు చేసిన చోట అవిపూర్తి అయ్యాక మళ్లీ తోటకూర, పాలాకు, గోంగూర విత్తనాలు వేస్తున్నారు. హర్టీకల్చర్ వారు సరఫరా చేసిన 12 రకాల మొక్కలను పెంచుతున్నారు.

హజ్‌యాత్రకు బెజవాడలో ఎంబార్కేషన్ రద్దు

- 100 మంది లోపే దరఖాస్తు చేయడంతో నిర్ణయం
- రాష్ట్రం నుంచి ఎక్కువ సంఖ్యలోనే యాత్రికులు
- అత్యధికులు హైదరాబాద్ విమానాశ్రయానికి పయనం
- విజయవాడలో టికెట్, ప్యాకేజీ ధరల భారమే కారణం

విజయవాడ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): హజ్‌యాత్రకు విజయవాడ విమానాశ్రయంలో ఎంబార్కేషన్ పాయింట్‌ను కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. చాలా తక్కువ సంఖ్యలో హజ్ యాత్రికులు విజయవాడ విమానాశ్రయం నుంచి ప్రయాణించటానికి దరఖాస్తు చేసుకోవడమే దీనికి కారణమని తెలుస్తోంది. రాష్ట్రం నుంచి గణనీయమైన స్థాయిలోనే హజ్ యాత్రికులు వెళుతున్నా.. విజయవాడ విమానాశ్రయాన్ని తక్కువగా ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఏపీకి చెందిన ఎక్కువ మంది హైదరాబాద్ విమానాశ్రయం నుంచే హజ్‌యాత్రకు వెళ్తున్నారని తెలుస్తోంది. విజయవాడ కంటే హైదరాబాద్ నుంచి విమాన టికెట్లు, ఇతర ప్యాకేజీల ధరలు చాలా తక్కువగా ఉండటమే దీనికి కారణం. విజయవాడ విమానాశ్రయంలో మొదటిసారిగా ఎంబార్కేషన్ పాయింట్ వచ్చినప్పుడు 1800 మంది హజ్‌యాత్రికులు ఈ విమానాశ్రయం నుంచి ప్రయాణించారు. ఆ తర్వాతి ఏడాది 900 మంది ప్రయాణించగా.. ప్రస్తుతం 100 మంది లోపు మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఎంబార్కేషన్ పాయింట్ ఇవ్వాలంటే కనీసం 300 మంది ఇక్కడి నుంచి ప్రయాణించాల్సి ఉంటుందని సమాచారం. శంషాబాద్ విమానాశ్రయం కంటే విజయవాడ విమానాశ్రయం నుంచి విమాన టికెట్, ఇతర ప్యాకేజీ ధరలు ఎక్కువగా ఉండటం వల్లే హజ్ యాత్రికుల్లో అత్యధికులు శంషాబాద్‌కు చాయిస్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

హజ్‌కు వెళ్లే సౌకర్యం రద్దు అన్యాయం

- ఇన్‌చార్జి కలెక్టర్‌కు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు

కడప కలెక్టరేట్, మార్చి 21 (ఆం ధ్రజ్యోతి): విజయవాడ నుంచి హజ్‌యాత్రకు వెళ్లే హాజీలకు ఉన్న ఎంబర్కేషన్ పాయింట్ సౌకర్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయ డం అన్యాయమని, పాత విధానంలోనే కొనసాగించి ముస్లింల మనోభావాలను కాపాడాలని కాంగ్రెస్ నేతలు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అదితి సింగ్‌కు శుక్రవారం వినతి అం దించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది హజ్‌కు వెళ్లే యాత్రీకులు తక్కువగా ఉన్నారని, విమానయాన చార్జీలు ఎక్కువగా ఉన్నట్లు కారణాలు చూపి విజయవాడ నుంచి బయలుదేరే సౌకర్యాన్ని రద్దు చేయిం చడంలో ఎన్డీఏ, కూటమి సర్కారుల పాత్ర స్పష్టంగా ఉందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర హజ్ కమిటీల సిఫార్సు మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తెలియజేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పు పట్టిందన్నారు. వెంటనే పునరుద్ధరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీఖాన్, మాజీ కార్పొరేటర్ రహ మతుల్లా ఖాన్, కమాల్‌బాష, హమీద్‌లు ఉన్నారు.

ట్రావెల్స్ బస్సు ఢీ.. హెడ్‌కానిస్టేబుల్ మృతి



దువ్వూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇడమడక చెక్‌పోస్టు వద్ద శుక్రవారం తెల్లవారుజామున ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ బండి నారాయణ (50) మృతి చెందాడు. పోలీసుల వివ రాల మేరకు.. విధుల్లో భాగంగా బండి నారాయణ చెక్‌పోస్టు వద్ద ఉండగా హైదరాబాదు నుంచి కడప వైపు వెళుతున్న కావేరి ట్రావెల్స్ బస్సు అతి వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో చాగలమర్రిలోని కేరళ ఆస్పత్రికి తరలించగా కొద్దిసేపటికి మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

23న ప్రవేశ పరీక్ష

సీకేదిన్నె, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం ఆధ్వర్యంలో 2025 విద్యాసంవత్సరానికి ప్రవేశ పరీక్షను ఆదివారం నిర్వహిస్తున్నట్లు పరీక్షల సమన్వయకర్త ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. రెండేళ్ల ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఈ పరీక్ష దరఖాస్తు చేయనివారు 23వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే 8 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2గంటలకు నేరుగా హాజరై సర్టిఫికెట్లు,పాస్‌పోర్టుసైజు ఫొటో, రూ.500 నగదు చెల్లించి పరీక్ష రాయవచ్చన్నారు.

మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలి

కడప ఎడ్యుకేషన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 3 నుంచి కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మెయిన్‌లో జరగనున్న 10వ తరగతి మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలని యూటీఎఫ్ ప్రతినిధులు డీఈవో షంషుద్దీన్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో ఆయను కలిసి వినతి పత్రం సమర్పించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, ప్రతినిధులు నరసింహరావు, రమణ, గోపినాథ్, వీరనారాయణ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే అడవుల సంరక్షణ : డీఎఫ్ఓ



మీడియాతో మాట్లాడుతున్న జిల్లా అటవీ అధికారి వినీత్‌కుమార్

కడప ఎన్టీఆర్ సర్కిల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఒకపక్క స్మగ్లర్లు మరో పక్క అగ్ని ప్రమాదాలతో అడవులు నానాటికి అంతరించి పోతున్నాయని... అడవులను తిరిగి సంరక్షించుకోవాలంటే ప్లాంటేషన్ ద్వారానే సాధ్యమవుతుందని జిల్లా అటవీశాఖ అధికారి వినిత్‌కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తన చాంబర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సాధారణంగా మొక్కల పెంపకం అంటే ఎక్కువమంది పండ్ల మొక్కల గురించి అడుగుతున్నారు తప్ప అటవీ మొక్కల గురించి ఏ ఒక్కరు అడగడం లేదన్నారు. ఇళ్ల వద్ద మనం పెంచుకునే పూల, పండ్ల మొక్కలు వల్ల పక్షులకు కూడా పెద్దగా ప్రయోజనం ఉండ దన్నా రు. ప్రైవేటు నర్సరీలలో అటవీ మొక్కలు లభించ వన్నారు. అందుకోసమే అడవులలో ఉండే పెద్ద పెద్ద వివిధ జాతులకు సంబంధించిన చెట్ల నుంచి విత్తనాలు సేకరించి అటవీశాఖ నర్సరీలలో మొక్కల పెంపకం చేపడుతున్నట్లు ఆయన వివరించారు. కాగా, కలెక్టర్ నేతృత్వంలో వివిధ శాఖల అధి కారుల సమన్వయంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వ భూముల్లో మొక్కల పెంపకం చేపడుతామన్నారు. జూన్ జూలై మాసాల్లో ప్రజల సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. పర్యావరణ సమ తుల్య త మొక్కల పెంపకం, వాటి ఆవశ్యకతపై ప్రజలకు ప్రధానంగా యువతకు అవగాహన కల్పించి మొక్కలు నాటే కార్యక్రమంలో వారిని భాగస్వా మ్యం చేయను న్నట్లు డీఎఫ్ఓ వివరిం చారు. మొక్కల పెంప కంలో నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేష న్స్ (ఎన్జీఓలు) భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరులోని ఎకో పార్కు వద్ద రూ.84 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి.. అందులోనే నగరవనం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

జిల్లాలోని అవధూత కాశినాయన స్వామి ఆశ్రమంలో భవనాల తొలగింపునకు 2023 లోనే ఉత్తర్వులు వెలువడ్డాయని చెప్పారు. తిరిగి అక్కడ భవనాలు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం స్థలం మంజూరు చేసిందని.. ఇందుకు సంబం ధించిన ఉత్తర్వులు రావాల్సి ఉందన్నారు. వైసీపీ నేత సజ్జల రామ కృష్ణారెడ్డికి సంబంధించిన అటవీ భూముల ఆక్రమణకు సంబంధించి ఆయన స్పందిస్తూ ఆ భూముల సర్వేకి ఒక కమిటీని ఏర్పాటు చేశారని.. ఆ కమిటీ నివేదిక ఆధారంగానే స్పష్టత వస్తుందన్నారు. అలాగే కడప నేటివ్ ఫారెస్ట్ రెస్టోరేషన్ ప్రాజెక్టు పోస్టర్ ఆవిష్కరించారు. ప్రొద్దుటూరు, బద్వేలు సబ్ డీఎఫ్ఓలు దివాకర్, స్వామి వివే కానంద, బద్వేల్, కడప పోరుమామిళ్ల, ప్రొద్దుటూరు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్లు ప్రసాద్, రఘునాథరెడ్డి, హేమాంజలి, తదితరులు పాల్గొన్నారు.

యువత ద్వారానే సమాజంలో మార్పు

- స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ శంకర్



ప్రసంగిస్తున్న స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ శంకర్

కడప మారుతీనగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): భారతదేశానికి వెన్నెముకగా భావించే యువత బలంగా వుండడం ద్వారా సమాజంలో మంచి మార్పు వస్తుందని స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ నేషనల్ యూత్ ఫెస్టివల్-2025 కార్యక్రమంలో భాగంగా భారత ప్రభుత్వ యువజన క్రీడా వ్యవ హారాలశాఖ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేం ద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ ఆధ్వర్యం లో శుక్రవారం స్థానిక కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో వికసిత్‌భారత్ జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై యువతీ, యువకులకు ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందు లో ఉమ్మడి కడప జిల్లా నుంచి 142 మంది యువ తీ, యువకులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పసుపులేటి శంకర్ హాజరై మాట్లా డారు. భారతదేశంలోని యువత శక్తి సామర్థ్యా లను వెలికితీసేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో పోటీ లు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో యువత వారి ఆలోచన విధానాన్ని బయటి ప్రపంచానికి చెప్పేందుకు ఒక అవకాశంగా మలచుకోవాలన్నారు. అనంతరం నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ మాటా డుతూ దేశాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేసేది యువతే అన్నారు. దేశ పురోగతి సాధించాలంటే యువత వారి శక్తి సామర్థ్యాలను వెలికి తీయాలన్నారు. కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, వైవీయూ ఎన్ ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ వెంకట రామిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మయ్య, గంగాధర్, డాక్టర్ పార్వతి, వేణుగోపాల్, డాక్టర్ కె.అపర్ణ, రషీదా, రూప, సానియా తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల అభివృద్ధే ఏపీజీబీ లక్ష్యం

- జనరల్ మేనేజరు సంజీవప్ప



మాట్లాడుతున్న జనరల్ మేనేజరు ఆర్ఎం సంజీవప్ప

బ్రహ్మంగారిమఠం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని జనరల్ మేనేజరు సంజీవప్ప తెలిపారు. శుక్రవారం ఆయన బ్రహ్మంగారి మఠం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకును పరిశీలించి.. సిబ్బందితో సమావేశమయ్యారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఖాతాదారులకు ఇచ్చిన రుణాలు, బకాయిలు తదితర అంశాలపై ఆరా తీశారు. పూర్తిస్థాయిలో మొండి బకాయిలు ఉన్న రైతన్నలు, ఖాతాదారులకు వన్‌టైం సెటిల్‌మెంటు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలతో ప్రతి ఖాతాదారుడు వారి కుటుంబం అభి వృద్ధి చెందాలన్నదే బ్యాంకు లక్ష్యమన్నారు, బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి బ్యాంకు నుంచి రుణాలను పొందాలన్నారు. రాజంపేట డివిజన్ రీజనల్ మేనే జరు సుశాంత్‌కుమార్ ఏపీజీబీ బ్యాంకులో డిపాజిట్లపై అధిక వడ్డీ ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజరు బాలా దిత్య, అసిస్టెంటు మేనేజరు రాము, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సరికొత్త ఆవిష్కరణల దిశగా

విద్యార్థులు ముందుకు సాగాలి : వీసీ



మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ అల్లం శ్రీనివాసరావు

కడప ఎడ్యుకేషన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సరికొత్త ఆలోచనలతో ఆవిష్కరణల దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఇన్ బయాలజీపై సైన్స్ అకాడెమీస్ లెక్చర్ వర్క్‌షాప్ ముగింపుసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం ద్వారా విప్లవాత్మకమైన మార్పునకు ప్రభుత్వం తెరతీసిందని.. ఇకపై విద్యార్థులు కష్టపడడం మీద దేశభవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కలలు కన్న వికసత్ భారత్ సహకారం కావాలంటే విలువైన పరిశోధనలు రావాలన్నారు. ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రెండు రోజుల వర్క్‌షాప్‌లో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచేలా అకాడమీల సైంటిస్టులు లెక్చర్స్ ఇచ్చారన్నారు. వర్క్‌షాప్ కన్వీనర్ రాజగోపాల్ ఆర్గనైజేషన్స్ అనే అంశంపై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రియాజున్నీసా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాదక్క, మాధవరెడ్డి, దాక్షాయిని, టి.చంద్రశేఖర్, ఎ.చంద్రశేఖర్, మునికుమారి, తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ

- బహిరంగ సభకు ప్రజలు కరువు
- ప్రజాప్రతినిధులు స్పందన అంతంత మాత్రమే



పులివెందులలో జరిగిన ప్రజావేదికకు హాజరైన పీడీ ఆదిశేషారెడ్డి

పులివెందుల రూరల్,మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన సామాజిక తనిఖీ బహిరంగ సభకు అధికారులు వచ్చారు. విన్నారు... వెళ్లారు అన్న చందంగా మారింది. పులివెందుల మండలంలో 2023-24 సంవత్సరంలో చేపట్టిన వివిధ పనులకు గాను సామాజిక తనిఖీ బృందం చేపట్టిన తనిఖీల్లో కనుగొన్న విషయాలపై బహిరంగసభను స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం చేపట్టారు. కార్యక్రమం ఉదయం 10గంటలకు మొదలు కావాల్సి ఉండగా మధ్యాహ్నం 12.45గంటలకు మొదలైంది. సాధారణంగా బహిరంగ సభ అంటే ప్రజలు హాజరై అవతవకలపై ఫిర్యాదులు చేస్తారు. కనీసం సర్పంచులు, ఎంపీటీసీలు అయినా హాజరై గ్రామంలో ఉపాధి ద్వారా జరిగిన అభివృద్ధిగాని, అవకతవకలకు సంబంధించి చర్చించాల్సి ఉండగా అది కూడా జరగలేదు. ఒకరిద్దరు ప్రజాప్రతి నిధులు హాజరైనా విగ్రహాల్లా కూర్చున్నారే తప్ప సమస్యలపై చర్చించలేదు. తనిఖీ బృందం తనిఖీల్లో కొన్ని అవకతవకలు బయ టపడగా పీడీ ఆదిశేషారెడ్డి దాదాపు రూ.31,169 వేలు జరిమానాలువిధించారు. దీనిని బట్టి గ్రామాలలో ఉపాధి ద్వారా చేపట్టిన పనుల్లో అవకతవకలు జరిగాయని బయటపడింది. ఇది ఎలా జరిగిందని తెలుసుకోవాలనే ఆసక్తి ప్రజాప్రతినిధులలో కనిపించలేదు. గ్రామ సభకు ప్రజలు, ప్రజల తరపున ప్రజాప్రతినిధులు హాజరుకాకపోవడంతో ఖాళీ కుర్చీలు కనిపించకుండా తొండూరు, లింగాల తదితర మండలాల ఉపాధి టీఏలు, ఈసీలు, సిబ్బందితో కవర్ చేశారు. మధ్యాహ్నం 12.45కి ప్రారంభమైన గ్రామ సభ 2గంటలకు ముగిసింది. ఈ కార్యక్రమంలో డీవీఓ, ఏపీడీ, ఎంపీపీ, ఎంపీడీఓ, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

శిథిల 'బడి'..!




● దుస్థితిలో చక్రాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

చక్రాయపేట,మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చక్రాయపేట జడ్పీ హైస్కూల్ సమస్యల వలయంలో కొట్టుకొట్టాడు తోంది. ఈ పాఠశాల 1964లో ప్రారంభించారు. అప్పట్లో మండలంలో ఇది ఒకే ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. ప్రస్తుతం దాదాపు ఆరు పాఠశాలలో జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి. అయితే ఇక్కడ పురాతన భవనాలు కావడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాడు-నేడు కింద దాదాపు రూ.20లక్షల పైబడి భవనాలు మంజూర య్యాయి. వాటిని కాంట్రాక్టర్ బిల్లులు వరకు కట్టి మధ్యలో నిలిపేయడంతో వసతులు కరువ య్యాయి. విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతు న్నారు. అంతేకాకుండా 60 సంవత్సరాలుగా పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఇక్కడ నిర్వహించేవారు. అలాంటి చరిత్ర ఉన్న పాఠశాలకు ప్రస్తుతం ఇక్కడ సెంటర్ కూడా లేదు. గతంలో ఇక్కడ పదో తరగతి పరీక్షలు గాలివీడు, నాగులగుట్టపల్లె, మహదేవ పల్లె, చిలేకాంపల్లె తదితర ప్రాంతాల విద్యార్థులు రాసేవారు. ప్రస్తుతం కస్తూర్బా పాఠశాల నాగులగుట్టపల్లె జడ్పీ హైస్కూల్, గండి గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. విద్యార్థులకు పరీక్షలకు రావాలంటే సుదీర్ఘప్రాంతాల నుంచి కూడా ఇక్కడికి రావాల్సి వస్తోంది. కావున ఈ భవనాలు లేక సెంటర్ కూడా లేకుండా పోయిందనే వాదనలు వినిపి స్తున్నాయి. అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయాలి. ప్రహరీ పూర్తిగా పడిపోయి ఉంది. నీటిఎద్దడి కూడా విద్యార్థులను వెంటాడుతోంది. దాదాపు 300 మంది విద్యార్థులు ఉండగా వారికి సరైన నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఇక్కడ ఒక మినరల్ వాటర్ ప్లాంట్ కూడా మంజూరు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతు న్నారు. చక్రాయపేట అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉండడంతో పరీక్షలు రాసేందుకు సులభంగా ఉంటుంది. లేదంటే సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.







కూలిన ప్రహరీగోడ, మరమ్మతుకు నోచుకోని చేతిపంపు, కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనం

28 నుంచి కొండగంగమ్మ తల్లి తిరునాళ్లు

పెండ్లిమర్రి;మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నందిమండలం గ్రామంలోని పాపాఘ్నినది ఒడ్డున వెలసిన కొండగంగమ్మ తల్లి తిరునాళ్ల ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు జరగనుందని కార్యనిర్వహణాధికారి చలపతి తెలిపారు.ఈ సందర్భంగా 30 వ తేది కోలాటం,చెక్కభజన,రాత్రి 7 గంటలనుంచి అమ్మవారి గ్రామోత్సవం,తెనాలి వేషధారణ,అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.అలాగే బండలాగుడు పోటీలు ఉంటాయని మొదటి బహుమతి రూ.1,00,000, రెండో బహుమతి రూ.80,000లు.మూడో బహుమతి రూ.60,000లు,నాలుగో బహుమతి రూ.50,000లు,ఐదో బహుమతి రూ.40,000లు,ఆరో బహుమతి రూ.30,000లు,ఏడో బహుమతి రూ.20,000లు,ఎనిమిదో బహుమతి రూ.10,000లు,తొమ్మిదో బహుమతి రూ.5,000 అందజేస్తామని తెలిపారు.

ఘనంగా గౌరహరి ఆవిర్భావ దినోత్సవం



కొండపేటలో గౌరహరి సంకీర్తనం నిర్వహిస్తున్న భక్తులు

చెన్నూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : కొండపేట ఇస్కాన్ టెంపుల్‌లో గౌరహరి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బలరామక్రిష్ణులకు శంఖాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. అంతేగాక గ్రామంలో పెద్దఎత్తున నగర సంకీర్తన చేపట్టారు. ఈ సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ ప్రాంతీయ నిర్వాహకులు మధురేష్‌ప్రభు మాట్లాడుతూ మానవులు మంచి దారిలో పయనించాలని గొప్పగా జీవించి మార్గదర్శకులుగా జీవించాలని, ఇదే చైతన్య మహాప్రభు ప్రజలకు బోధించిన మాట అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలు, ఇస్కాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహా ప్రసాద వితరణ చేశారు.

అంధుల ఆశ్రమానికి ఎస్ఎంఎస్ చేయూత



పులివెందుల టౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పులివెందుల పట్టణంలోని శ్రీనివాస హాలు సమీపంలో ఉన్న వీర నారాయణస్వామి అంధుల ఆశ్రమానికి శుక్రవారం ఎస్ఎంఎస్ చేయూతను అందించింది. ఎస్ఎంఎస్ కంపెనీ ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ చీఫ్ విజిలెన్స్ అధికారి ఖలీల్ సౌదగర్ ఆధ్వర్యంలో ఆశ్రమానికి మంచాలు, బియ్యం ప్యాకెట్లు, దుప్పట్లు, చీరలు, టీషర్టు, ప్యాంట్లు వికలాంగులకు కావలసిన సామగ్రి ఆశ్రమంలో వృద్ధులు కూర్చునేందుకు బల్లలు, సుమారు రూ.2లక్షలు విలువ చేసే వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ నరసింహులు, ఎస్ఎంఎస్ కంపెనీ జీఎంహెచ్ఆర్ నిశికాంత్ బరే, నరేశ్ నాగపూరే, డిప్యూటీ మేనేజరు పవన్‌కుమార్‌రెడ్డి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేశ్‌కుమార్‌రెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ ప్రసాద్, ఆశ్రమం నిర్వాహకులు రామ్మోహన్ పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖలో పదోన్నతులు కల్పించండి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కడప మారుతీనగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పదోన్నతుల ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ కేడర్ల ఖాళీలను భర్తీ చేయాలని ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంబారపు అహరోన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో వైద్యఆరోగ్య సంచాలకుడు డాక్టర్ బి. రామగిడ్డయ్యను శుక్రవారం స్థానికం గా ఉన్న ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పదోన్నతులు ఆలస్యమవుతున్నాయని, అన్ని క్యాడర్ల సీనియారిటీ జాబితాలను త్వరితగతిన విడుదల చేసి ఏదేని అభ్యంతరాలను తెలియపరిచే అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, బాషా, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, సంపత్‌కుమార్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు షేక్ బాబా సాహెబ్, వీరేంద్ర, రామసుబ్బారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భౌతిక దాడికి పాల్పడిన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

కడప మారుతీనగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు మెజిస్టిక్ పాయింట్‌లో ఈనెల 20వ తేదీ రాత్రి 10.45 గంటలకు ప్రొద్దుటూరు డిపోకు చెందిన ఎస్.ఆర్.ఎస్. రెడ్డి అనేడ్రైవర్‌పై కెఎస్ఆర్‌టీసీకి చెందిన హనుమంత అనే డ్రైవర్ విచక్షణారహితంగా భౌతికదాడికి పాల్పడడం దారుణమని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కె. కృష్ణకుమార్ అన్నారు. తక్షణమే దాడికి పాల్పడిన ఆ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ జోనల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కాగా దాడికి గురైన ప్రొద్దుటూరు డిపో డ్రైవర్ ఎస్ఆర్ఎస్ రెడ్డికి మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నట్లు ఆర్టీసీ కడప రీజనల్ మేనేజర్ పి. గోపాల్‌రెడ్డి వెల్లడించారు.

అటవీ సంపద పరిరక్షణ మనందరి బాధ్యత

కమలాపురం రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : అటవీ సంపద కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రొఫెసర్ డాక్టర్ గుణశేఖర్ తెలిపారు. శుక్రవారం భారత ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ అనుబంధ నెహ్రూ యువకేంద్ర కడప జిల్లా సహకారంతో మదర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఫారెస్టు బీట్ ఆఫీసరు రమేశ్‌బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డి.సత్య నారాయణరెడ్డి, ట్రస్టుచైర్మన్‌జూటూరువిజయ్‌కుమార్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు

లింగాల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకంటామని పులివెందుల రూరల్ సీఐ రమణ అన్నారు. లింగాల పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం మండలంలో ట్రబుల్ మాంగ్లర్‌లను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి

పులివెందుల టౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పులివెందుల పట్టణం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో శుక్రవారం ఇంపాక్ట్ ఫౌండర్ డాక్టర్ గంపా నాగేశ్వర్‌రావు జన్మదిన సందర్భంగా ఇంపాక్ట్ విష్‌డమ్ క్లబ్ బృందం, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్తనిధి మెడికల్ ఆఫీసరు డాక్టర్ భార్గవ్ , ఇంపాక్ట్ విష్‌డమ్ క్లబ్ ట్రైనర్ రమేశ్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి పట్టణ అధ్యక్షులు మహ్మద్‌రఫి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ పథకం-3పై అవగాహన

వీరపునాయునిపల్లె, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం సాయంత్రం మండలంలోని బీసీ కులాల సంఘం నాయకులకు చెందిన ఆధునిక పని ముట్ల కోసం ఆదరణ పథకం-3 పథకంపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ చంద్ర మౌళీశ్వర్ మాట్లాడుతూ సంఘ నాయకులు తమ పరిధిలోని కులవృత్తులు, చేతివృత్తుల వారికి ఈ ఆదరణ పథకంపై అవగాహన కల్పించారు.

అరటితోట దగ్ధం

లింగాల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పార్నపల్లె గ్రామంలో రవిశంకర్ అనే వ్యక్తికి చెందిన అరటితోట అగ్నికి ఆహుతైంది. రైతు మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు వ్యాపించాయన్నారు. దీంతో 5 ఎకరాలు రెండో గెల అరటిపంట, డ్రిప్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయని రైతు తెలిపారు.

ఆయుర్వేద వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సీకేదిన్నె, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఆయుర్వేద వైద్యా న్ని సద్వినియోగం చేసుకుని వడదెబ్బ నుంచి విముక్తి పొందాల ని రిమ్స్ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ సింగం మురళి తెలిపారు. ఇందిరానగర్‌లో శుక్రవారం ఆయూష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరంలో ప్ర జలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు ప్రసాద్, శ్యామల, జ్యోతి, ప్రసాద్ పాల్గొన్నారు.

చిన్నారులకు అంగన్వాడీలు పునాది రాయి

కమలాపురం రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): చిన్నారులకు అంగన్వాడీలు పునాదిరాయి లాంటిదని ఐసీడీఎస్ సీడీపీఓ సుజామణి తెలిపారు. సూపర్‌వైజర్లు భారతి విజయలక్ష్మి, జయకుమారి, వెంకటసుబ్బమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ పాజెక్టు కార్యాలయం, వెలుగు కార్యాలయాల్లో కమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్లకు పోషణ్‌బీ, పడాయి బీ అంశంపై రెండోరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నవ చైతన్యం, పోషణ తదితర అంశాలపై శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాచమ్మ, పార్వతి, లక్ష్మీదేవి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జలాభిషేకం

కడప కల్చరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎర్రముక్కపల్లెలో వెలసిన చౌడేశ్వరీదేవి జ్యోతి మహోత్సవాలు, వార్షికోత్సవాలను పురస్కరిం చుకుని ఆ ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్యా సుధాకర్ సారథ్యంలో ఈనెల 21వ తేదీ శుక్రవారం నుంచి 24వ తేదీ వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 6-30 గంటలకు చౌడేశ్వరీదేవి, అలాగే గంగమ్మతల్లికి 108 మంది ముత్తైదువలతో జలాభి షేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం చౌడేశ్వరీదేవి అమ్మవారికి గాజుల అలంకారం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలి

కమలాపురం రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : పని ప్రదేశాల్లో ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో జ్యోతి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామ పరిధిలో ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. మస్టర్ వెరిఫికేషన్ చేసి వారికి పనిచేసే ప్రదేశంలో ఏమైనా ఇబ్బంఉదులున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏర్పాటు చేయాలని ఏపీవో పార్థసారధికి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈఆర్డీ కెజియా, పంచాయతీ కార్యద ర్శి శివారెడ్డి, మలేరియా ఆఫీసరు పాల్గొన్నారు.

నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

వేంపల్లె, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు టీడీపీ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, మండల కన్వీనర్ మునిరెడ్డి తెలిపారు. ఎక్కడ సమస్య ఉన్న తక్షణం స్పందించి బోర్లు వేయిస్తున్నామన్నారు. రాజీవ్‌నగర్ కాలనీలో 750 అడుగుల బోరు వేశారు. రెండు ఇంచులకు పైగా నీళ్లు పడ్డాయి. దీంతో అక్కడి ప్రజలు హర్షం వెలిబుచ్చారు. పులివెందుల రోడ్డులో శ్లోకస్కూల్ వద్ద మరోబోరు వేశారు. ఎక్కడ అవసరమో అక్కడ వెంటనే బోర్లు వేయించాలని టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోటూరు నాగభూషణం, మాబుషరీఫ్, షరీఫ్, బాస్కర్, భద్ర తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ పంచాంగం ఆవిష్కరణ



కడప కల్చరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రానున్న ఉగాది పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకుని టీటీడీ రూపొందించిన ఉగాది పంచాంగం పుస్తకాన్ని అర్చక పురోహిత సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం బ్రాహ్మణ వీధిలోగల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య జిల్లా అధ్యక్షుడు విజయ్ బట్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. టీటీడీ సారథ్యంలో ముద్రించిన పంచాంగ పుస్తకాలను సమాఖ్య ద్వారా కొనుగోలు చేసి ప్రజలకు ఉచితంగా అందించడమే ధ్యేయంగా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి, ప్రాంత ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ రామ్ మహేష్, అర్చకుడు మురళి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

యూనిక్ కార్డులకు డీకేటీ రైతుల నమోదు

వేంపల్లె, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఫార్మర్స్ రిజిస్ట్రీలో నమోదు చేసుకొని యూనిక్ ఐడీకార్డు పొందేందుకు డీకేటీ రైతులకు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పించాయని ఏవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. వెబ్‌సైట్‌లో నమోదు ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. గతంలో సొంత పట్టా రైతులకే అవకాశం రాగా, డీకేటీ రైతుల నమోదు కాలేదు. అనుమతి లేదని, ఆ రైతుల వివరాలను నమోదు చేసుకోలేదు. ఇక నుంచి డీకేటీ రైతుల వివరాలు నమోదు చేసుకుంటున్నామని ఏఓ తెలిపారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు యూనిక్‌కార్డు ద్వారా ఇవ్వనుందని అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చెన్నూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని సబ్‌స్టేషన్లలో శని వారం ఉదయం 6గంటల నుంచి 8 వరకు విద్యుత్ సరపరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రామలింగారెడ్డి తెలిపారు. కడప 220 కేవీ సబ్‌స్టేషనులో చేస్తున్న మరమ్మతుల కారణంగా ఈ సరఫరాను మండల వ్యాప్తంగా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం 8గంటల నుంచి విద్యుత్ సరఫరా యథావిధిగా ఉంటుందని తెలిపారు.

గంగ జాతరకు ఏర్పాట్లు

చెన్నూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరులో 23న జరిగే గంగజాతర కోసం శుక్రవారం నుంచి ఏర్పాట్లు మొదలయ్యాయి. జాతర జరిగే చెన్నూరు తూర్పువీధి మైనార్టీ కాలనీలో అవసరమైన పందిర్ల ఏర్పాటుకు పాతబస్టాండు నుంచి షామియానాలు వేశారు. అలాగే జాతర ప్రాంతమంతా శుభ్రం చేశారు. శనివారం నుంచే జాతర ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ఏర్పాట్లు చేశారు.

ప్లాస్టిక్‌తో అనర్థం

వేంపల్లె, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా ఎంతో అనర్థం ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ చెరసాల ఆంజనేయులు, రిటైర్డ్ టీచర్ ప్రసాద్ తెలిపారు. డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్లాస్టిక్ వ్యర్థాలపై జరిగే అనర్థాలు, ప్లాస్టిక్ వస్తువులను తిరిగి ఉపయోగించుకోవడం ఎలా అన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కవిప్రసాద్ బృందం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.

అంకితభావంతో పనిచేయండి

పులివెందుల రూరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, గర్భిణులు, బాలింతల పట్ల అప్పగించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని పులివెందుల ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సత్రం పాఠశాలలో శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు,వర్కర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

చెన్నూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం రైతుకు ఎంతో మేల ని ఏపీసీఎన్ఎఫ్ సూపర్‌వైజరు కె.శ్రీనివాసులు అన్నారు. ప్రకృతి వ్యవ సాయంపై రైతులకు అవగాహన కల్పించే దిశగా చెన్నూరులో శుక్రవారం గోడరాతలు రాయించారు. అలాగే ఇంటిం టికీ వెళ్లి అక్కడ రైతులుంటే వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది వెంకటయ్య, క్రిష్ణయ్య, వెంకటేశ్వర్లు, పిట్టు చిన్న నరసింహులు, ప్రతిభ, పాల్గొన్నారు.

పేదల నివాసాలకు సీపీఐ నిరాహార దీక్షలు

కడప సెవెన్ రోడ్స్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని విముక్తి చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఏప్రిల్ 8 నుంచి 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ చేపట్టిన నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని శుక్రవారం ఆపార్టీ కార్యాల యంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించి అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు, సాగుభూమి పంపిణీ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిరాహార దీక్షలను చేస్తామని తెలిపారు.

ఇఫ్తార్ విందు పుణ్యదాయకం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర నాయకుడు అమీర్‌బాబు

కడప రూరల్, మార్చి 21(ఆంధ్రజ్యోతి) : పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వటం అత్యంత పుణ్యదాయకమని టీడీపీ మైనార్టీ రాష్ట్ర నాయకుడు అమీర్‌బాబు, దూదే కుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఆయిల్ మిల్లు ఓబులేసు, అధ్యక్ష ఉపాధ్య క్షులు ఖాదరయ్య, సుభాన్ పేర్కొన్నారు. శుక్ర వారం కడప నగరం ఎర్రముక్కపల్లె సర్కిల్ సమీపంలోని దూదేకుల భవనంలో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. టీచర్ అజ్మతు ల్లా, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి హుస్సేన్‌సాహేబ్, సిద్దు సాహేబ్‌ల ఆధ్వర్యంలో పలు మసీదులకు విందు భోజనం ఏర్పాటుచేశారని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పీఎం. బాషా, ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు సద్దాం హుసేన్, అరుణాచలం ఆసుపత్రి ప్రముఖ యూరాలజిస్ట్ కరీముల్లా, న్యాయవాది ముద్దనూరు బాషా, రిటైర్డ్ డిప్యూటీ సీతఈవో వెంకటప్రసాద్, మాజీ వార్డు మెంబర్, టీడీపీ నాయకులు నాదెండ్ల ఫకృద్దీన్, టీడీపీ మైనార్టీ నాయకులు మన్సూరు అక్బర్, నజీర్ అహమ్మద్, సంఘనా యకులు బాదుల్లా, పగడాల ఓబులేసు, చెన్నకేశవులు తది తరులు పాల్గొన్నారు.

కడప కల్చరల్..: రంజాన్ మాసం సందర్భాన్ని పురస్కరించుకుని టీడీపీ 7వ డివిజన్ ఇన్‌చార్జ్ ట్రాన్స్‌ఫార్మర్ శ్రీను ఆధ్వర ్యంలో శుక్రవారం స్థానిక శంకరాపురంలోని మజీద్ ఏ అల్ బద్ర్ మస్జిద్ లో ఇఫ్తార్ విందు నిర్వహి ంచారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తుంగా రమణయ్య, టీడీపీ నాయకులు మొబైల్ బాష, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి21(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో మెజిస్టిక్ బస్టాండ్‌లో గురువారం రాత్రి 10 గంటల సమయంలో ప్రొద్దుటూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఎస్ఆర్ ఎస్ రెడ్డి పై కర్ణాటక ఆర్టీసీ బస్సు డ్రైవర్ పార్కింగ్ విషయంలో దాడి చేసి గాయపరచడం జరిగిందని ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. దాడి సంఘటనను కర్ణాటక ఆర్టీసీ అధికారులు సీసీ ఫుటేజ్ ఆధారంగా పరిశీలించి కర్ణాటక ఆర్టీసీ బస్సు డ్రైవర్ దాడికి పాల్గొన్నట్టు నిర్ధారించి అతనిని సస్పెండ్ చేశారని తెలిపారు. దాడిలో ప్రొద్దుటూరు ఆర్టీసీ డ్రైవర్‌కు నుదుటి పై గాయమైందని ప్రస్తుతం బెంగళూరులోనే చికిత్స పొందుతున్నారని తెలిపారు.

నేడు మున్సిపల్ కూరగాయల మార్కెట్ లీజు వేలం

ప్రొద్దుటూరు , మార్చి 21 (ఆంధ్రజ్యోతి) మున్సిపల్ తాత్కాలిక కూరగాయల మార్కెట్ లీజుకు శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్‌కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మల్లికార్జున తెలిపారు. వేలం పాటలో పాల్గొను వారు తప్పని సరిగా 25 లక్షల డిపాజిట్టుతోపాటు కమిషనర్ పేరుతో రెండు ఎంటీ చెక్కులు ఇవ్వాలన్నారు. మార్కెట్‌తో పాటు వాహనాల పార్కింగ్, మాంసం, చేపల మార్కెట్‌కు, క్యాంటీన్‌కు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సగిలేరుపై హైలెవల్ బ్రిడ్జి అంతేనా..?

- టెండర్ పూర్తి అయినా ప్రారంభంకాని పనులు
- జంగిల్ వర్క్‌చేసి నెలలు గడుస్తున్నా ముందుకు సాగని వైనం



ఉప్పాగు వరదతో సగిలేరు వద్ద వాహనదారుల పాట్లు

కాశినాయన, మార్చి 21(ఆంధ్రజ్యోతి)సగిలేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు చేపడతారోనని కాశినాయన మండలంలోని సుమారు ఐదు గ్రామాల ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వంలో పిట్టిగుంట బస్టాప్ నుంచి తెల్లబాడు క్రాస్ రోడ్డువరకు వరకు దాదాపు 9కి.మీ మేర రూ.10 కోట్ల ఖర్చుతో సగిలేరు నదిమీదుగా పాత కొత్త ఉప్పలూరు గ్రామాలను కలుపుతూ తారు రోడ్డువేశారు. కానీ మధ్యలో ఉన్న సగిలేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో దూలంవారిపల్లె, కొండపేట, తెల్లబాడు, పాత ఉప్పలూరు, కొత్తఉప్పలూరు తదితర గ్రామాల ప్రజలు రాకపోకలకు వీలుగాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోట్లు వెచ్చించి తారురోడ్డు వేసినా బ్రిడ్జి ఏర్పాటు చేయకపోవడంతో ప్రజల కష్టాలు తీరడంలేదు. ఇదిలా ఉండటా సగిలేరునదిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.10 కోట్లతో టెండర్ ఖరారుచేసి అగ్రిమెంట్ పూర్తిచ చేసి జంగిల్ వర్క్ కూడా చేపట్టారు. ఇంతలోపు సార్వత్రిక ఎన్నికలు రావడంతో బ్రిడ్జి నిర్మాణం విషయం మళ్లీ మొదటికి వచ్చినట్లైంది. దీంతో ఈప్రాంతవాసులు దశాబ్దాల నుంచి కోరుకుంటున్న బ్రిడ్జి నిర్మాణం కలగానే మిగిలిపోతుంది. దీంతో సగిలేరుకు వరదలు వచ్చిన ప్రతిసారి నది సమీపగ్రామాలైన పాత, కొత్త ఉప్పలూరు ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎగువ ప్రాంతం నుంచి సీజన్‌లో వచ్చే వరదల మూలంగా వారాల తరబడి నదిలో రాకపోకలు నిలిచిపోయి వ్యవసాయానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. పంటలు చేతికి వచ్చేసమయంలో సగిలేరుకు వరదలు వస్తే పైగ్రామాల పరిస్థితి వర్ణాతీతంగా ఉంటుంది. కనీసం పంట చేలను పరిశీలించివద్దామనుకున్నా రైతులకు వీలుకాదు. ఎన్నికల సమయంలో బద్వేల్ టీడీపీ సమన్వయకర్త పార్టీ యువ నాయకుడు రితీష్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బ్రిడ్జి నిర్మాణం తప్పక చేపడతామని ప్రజలకు హామీఇచ్చారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు, ఈప్రాంత అధికార పార్టీ నేతలు చొరవ తీసుకొని బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తిఅయ్యేలా చూడాలని పలువురు కోరుచున్నారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

ఉప్పలూరు వద్ద సగిలేరు నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ9.5 కోట్లతో అగ్రిమెంటు పూర్తి అయింది. వర్షాలు మొదలు కాక ముందే పనులు ప్రారంభించాలని కృషిచేస్తున్నాం. సాధ్యమైనంత తొందరగా పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

- నరసింహారెడ్డి, పీఆర్ డీఈ, బద్వేలు డివిజన్

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

ప్రొద్దుటూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని క్రికెట్ బుకీలపై ప్రత్యేక నిఘా పెట్టామని డీఎస్పీ భూతి భావన పేర్కొన్నారు. యువత బెట్టింగ్ యాప్‌ల పట్ల జాగరూకతతో వుండాలన్నారు. ప్రతి యాప్ పై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహణకు పాల్పడినా సహకరించినా జైలు తప్పదని హెచ్చరంచారు. రాబోవు ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంటు సందర్బంగా క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టడానికి ప్రొద్దుటూరు పరిధిలో ఉన్న క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన నేరచరిత్ర కల వారిని ఇప్పటికే గుర్తించామని వారిపై హిస్టరీ షీట్లు తెరిచి వారి కదలికలపై నిఘా ఉంచామన్నారు .క్రికెట్ బెట్టింగ్ నిర్వహించినా బెట్టింగ్‌కు పాల్పడినా వారికి సహకరించినా వ్యవస్థీకృత నేరస్తుల కింద నమోదు చేసి వారి ఆస్తులు ప్రభుత్వానికి అటాచ్ చేస్తామన్నారు. రిపీటెడ్‌గా క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించి జిల్లా బహిష్కరణకు సిఫారస్సు చేయడం జరుగు తుందన్నారు. ఇప్పటికే 16 మంది బెట్టింగ్ నిర్వాహకులను అరెస్టు చేసి వారిపై 14 కేసులు నమోదు చేసి వారివద్ద నుంచి రూ. 5,42,000 నగదు సెల్ ఫోన్‌లు ఇతర సామగ్రి స్వాదీనం చేసుకున్నామన్నారు. బెట్టింగ్ పాల్పడినా సహకరించినా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ సమాచారం తెలిసినా డీఎస్పీ 9121100585,ఒన్‌టౌన్ సీఐ - 9121100586, టూటౌన్ సీఐ - 9121100590 ,త్రీటౌన్ సీఐ - 0121100589,రూరల్ సీఐ- 9121100597 సెల్ నెంబర్ల కు ఫోన్‌చేసి తెలపాలని శుక్రవారం పత్రికా ప్రకటనలో డీఎస్పీ తెలిపారు.

సిరిగేపల్లెలో ఘర్షణ- కేసు నమోదు

కొండాపురం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) మండలంలోని సిరిగేపల్లె గ్రామంలో జరిగిన ఘర్షణలో పోలీసులు పది మందిపై కేసు నమోదు చేశారు. సిరిగేపల్లె గ్రామానికి చెందిన రామనాయుడు, రామచంద్రుడు అనే వ్యక్తులు పొలం వద్ద నీరు పారబెట్టి విషయమై ఘర్షణ పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో రామనాయుడుపై రామచంద్రుడు అతని బంధువులు 9 మంది దాడిచేశారని అతని ఫిర్యాదు మేరకు పదిమందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఓ గ్యాస్ ఏజెన్సీపై ఐవీఆర్ఎస్‌లో ఫిర్యాదు

దువ్వూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): దువ్వూరులోని ఓగ్యాస్ ఏజెన్సీపై విజయవాడలోని ఐవీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఏజెన్సీ వారు గ్యాస్ విక్రయించాల్సిన ధరకంటే అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారని అయిదుగురు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఫిర్యాదు జిల్లా కలెక్టర్, తహసీల్దారు కార్యాలయానికి సమాచారం అందింది. దీనిపై విచారణ చేయమని స్థానిక వీఆర్వోకు ఆదేశాలు అందాయి.

లోతు దుక్కులతో ప్రయోజనాలు

రాజుపాలెం, మార్చి 21(ఆంధ్రజ్యోతి): వేసవిలో మెట్ట ప్రాంత రైతులు లోతు దుక్కులు దున్నడం ప్రయోజనంగా ఉంటుందని మంచి వ్యవసాయాధికారి శివరామక్రిష్ణారెడ్డి తెలిపారు. శెనగ, మినుము తదితర పంటలు సాగు చేసిన భూమికి లోతు దుక్కుల ద్వారా మట్టి తిరగబడడంతో భూమిలో క్రిమికీట కాలు చనిపోతాయన్నారు. ప్రతి రైతు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి వేసవి దుక్కులు చేయాలన్నారు.

27న ఉపసర్పంచ్ ఎన్నిక

ప్రొద్దుటూరు రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గోపవరం పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక ఈనెల 27న నిర్వహించనున్నట్లు రిటర్నింగ్ అధికారి, ఈవోపీఆర్‌డీ రామాంజనేయులరెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి ఉపసర్పంచ్ బీరం రాఘవరెడ్డి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది.

పేకాటరాయుళ్ల అరెస్టు

దువ్వూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): దువ్వూరు మండలం క్రిష్ణంపల్లె సమీప గుట్ట ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న అయిదుగురిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. వారి వద్ద 10,100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

సీఎం చంద్రబాబును కలిసిన రితేష్‌కుమార్‌రెడ్డి



సీఎంకు సమస్యలు వివరిస్తున్న రితేష్‌కుమార్‌రెడ్డి

బద్వేలుటౌన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును బద్వేలు టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాశినాయన ఆలయపరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయసహకారాలకు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి నియోజకవర్గంలో చెక్‌డ్యాంల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. వాటికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

'టీడీపీ కార్యకర్తల సేవలు ఎన్నటికీ మరువను'



కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, మార్చి 21(ఆంధ్ర జ్యో తి): టికెట్టు రావడంతో పాటు 6వ సారి ఎమ్మెల్యే కావడానికి టీడీపీ కా ర్యకర్తలు చేసిన కృషిని ఎన్నటికి మ రువనని ఎల్లప్పుడు వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అభ్యాస్ జూనియర్‌కళాశాలలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించి టీడీపీ కార్యకర్తలకు సభ్యత్వకార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రొద్దుటూరులో పాల న గాడి తప్పిన మాట వాస్తవమన్నారు. లంచగొండి అధికారుల వల్ల ప్రభుత్వ పాలన సక్రమంగా సాగటం లేదన్నారు. గత వైసీపీలో ఉన్నవారే ఇప్పుడూ ఉన్నారన్నారు. మూడు నాలుగునెలల్లో మంచి పరిపాలన సాగించేందుకు కృషి చేస్తానన్నారు. అవినీతి కార్యక్రమాలకు పాల్పడితే వారిని అణచివేయడంలో రాత్రి పగలని తేడాలేకుండా పనిచేస్తానన్నారు. ప్రతి టీడీపీ కార్యకర్త నిర్భయంగా తన వద్దకు వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి వాల్మీకి బోయకార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్‌బ్యాంకు చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బోడెల బాబులురెడ్డి, నాగమునిరెడ్డి బీసీ నాయకులు బొర్రా రామాంజనేయులు రిటైర్డ్ ఎస్ఐ శంకర్ పగిడాల దస్తగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు రాజుపాళెం ప్రొద్దుటూరు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

తడి,పొడి చెత్త వేరుచేయాలి

ముద్దనూరు మార్చి21(ఆంధ్రజ్యోతి):తడి, పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు డీఎల్పీవో తిమ్మక్క సూచించారు. పారిశుధ్య కార్మికులు చేపడుతున్న చెత్త సేకరణను శుక్రవారం డీఎల్పీవో పర్యవేక్షించారు. అందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్త వేరు చేయు పద్ధతి, తడి,పొడి చెత్త వేరు చేయడం వల్ల కలిగే లాభాలు, ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వీరభద్రుడు, పాల్గొన్నారు.

ఘనంగా దేవాన్ష్ జన్మదిన వేడుకలు

బి.కోడూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి లోకేశ్ కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలతో భూపేశ్ సమావేశం

కొండాపురం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జ్ భూపేశ్‌రెడ్డి శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో సమావేశమయ్యారు. పలు సమస్యలు పరిష్కరించాని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని భూపేశ్ కోరారు. మండల టీడీపీ అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలి



ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం చేస్తున్న యువకుడు

జమ్మలమడుగు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పురష్కరించుకుని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ రక్తదాన శిబిరాల ద్వారా రక్తం సరైన సమయంలో అంది ఆపద సమయంలో మరో వ్యక్తి ప్రాణం కాపాడవచ్చన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షుడు సుబహాన్, సహాయ కార్యదర్శి మహేష్, కమిటీ సభ్యులు ప్రసాద్, నాగరాజు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే మోరీల కింద మరమ్మతులకు అవకాశమివ్వండి

కొండాపురం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని రైల్వే మోరీల కింద మరమ్మతులకు అవకాశం ఇవ్వాలని కొండాపురం వాసులు శుక్రవారం రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు కొండాపురంలో రైల్వే ఐవోడబ్ల్యూ నరసింహానాయక్ కు వారొక వినతిపత్రం అందజేశారు. కొండాపురం పాత ఊరికి వెళ్లాలంటే రైల్వే మోరీల కింద వెళ్లాలని, ప్రస్తుతం రెండు మోరీల కింద డ్రైనేజీ , గుంతలు ఉండటం వల్ల ప్రజలు వాహనదారులు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంకా పాత ఊరిలో తహసీల్దార్ కార్యాలయం, పశువుల ఆసుపత్రితో పాటు సుమారు 500 కుటుంబాలు నిత్యం ఈ మోరీల వెంబడే వెళ్లాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్థానికులు నీలకంఠారెడ్డి, విశ్వనాథరెడ్డి, మనోహర్‌బాబు, జోసఫ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి శాశ్విత కల్యాణానికి రూ.లక్ష విరాళం



కల్యాణానికి నగదును ఫిట్‌పర్సన్‌కు అందిస్తున్న హైదరాబాద్ వాస్తవ్యులు

బ్రహ్మంగారిమఠం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ప్రతి నెలా శుద్ద ద్వాదశి రోజున వీరబ్రహ్మేంద్రస్వాముల వారి శాశ్విత కల్యాణ మహోత్సవానికి దాతలు రూ.1,00011 విరాళం ఇచ్చినట్లు దేవస్థానం ఫిట్ పర్సన్ శంకరబాలాజీ పేర్కొన్నారు. ఈ మేరకు శాశ్వత కల్యాణ ఉభయదాతలుగా హైదరాబాదు వాస్తవ్యులు నల్లపాటి ఇనగ వెంకట శరత్‌చంద్ర కుటుంబ సభ్యులు అరుణకుమారిలు స్వామివారికి రూ.1,00011 నిధులను అందించి వారి పేరును ఉభయదాతలుగా నమోదుచేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఫిట్‌పర్సన్ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉండే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి నెలా దేవస్థానంలో నిర్వహించే కల్యాణ మహోత్సవానికి ఉభయదాతలుగా చేరాలని ఫిట్‌పర్సన్ తెలిపారు.

చేతివృత్తులవారికి ఆదరణ-3 పథకం తోడ్పాటు

పెద్దముడియం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బీసీ కులాలు, ఇతర చేతివృత్తుల వారికి ఆదరణ-3 పథకం చక్కగా తోడ్పడుతుందని ఎంపీడీవో షంషాద్‌బాను తెలిపారు. మండల కేంద్రమైన పెద్దముడియం ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన నాయీబ్రాహ్మణులు, రజకులు, వడ్డెర, మత్స్య, పాల వ్యాపారులు, కల్లుగీత కార్మికులు ఆదరణ పథకం-3లో దరఖాస్తులు చేసుకుంటే వారి కులవృత్తులకు కావాల్సిన పనిముట్లను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.

కబ్జాకు గురైన బీడు భూముల పరిశీలన

జమ్మలమడుగు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి):మండలంలోని నర్సోజీ కొట్టాలు సమీపాన మైలవరం జలాశయం ఆనకట్ట కింద ఉన్న కబ్జాకు గురైన బీడు భూములను జమ్మలమడుగు తహసీల్దారు శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు భూములను ఆక్రమించుకుని ఏళ్ల తరబడి పంటలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పొన్నతోట, నర్సోజీ కొట్టాలు కొండ ప్రాంతంలో ఎలాంటి పట్టాలు లేకున్నా కొందరు పది సెంట్ల నుంచి 25 సెంట్ల వరకు స్థలాలను ఆక్రమించారని ఫిర్యాదులు అందడంతో తహసీల్దారు రెవెన్యూ సిబ్బందితో ఆ ప్రాంతాన్ని సందర్శించి వాటి వివరాలు తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో అడ్డూ అదుపు లేకుండా భూములు, స్థలాలు ఆక్రమించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కడప ఉక్కు పరిశ్రమపై 26న సదస్సు

ప్రొద్దుటూరు టౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): కడప ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 26వ తేదీ ప్రొద్దుటూరులో సదస్సు నిర్వహిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు శ్రీనివాసులరెడ్డి, బాలబయన్న, తవ్వా సురేష్, శేఖర్, బాలసుబ్బయ్య, డేవిడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎస్ఆర్ కాలనీలో పారిశుధ్య చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మురుగునీటిలో ఆయిల్‌బాల్స్ వదులుతున్న సిబ్బంది

ప్రొద్దుటూరు రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న డీసీఎస్ఆర్ కాలనీలో పారిశుధ్య సిబ్బంది దోమల నివారణకోసం చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని కొత్తపల్లి, గోపవరం పంచాయతీల్లో జనావాసాల మధ్య పేరుకుపోతున్న మురుగు తటాకాలు, వాటి ద్వారా ప్రభలుతున్న దోమల వ్యాప్తిపై ఈనెల 20న 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో 'ఇలాగైతే పుట్టనా... కసితీరా కుట్టనా..!' కథనం ప్రచురితం అయింది. దీంతో స్పందించిన పంచాయతీ పారిశుధ్య యంత్రాంగం దోమల నివారణ కోసంస్పెషల్‌డ్రైవ్ నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి రామమోహన్ తెలిపారు. వీధి వీధినా ఫాగింగ్ చర్యలు చేపట్టి, దోమల లార్వా నివారణకోసం ఆయిల్‌బాల్స్‌ను వదిలినట్లు చెప్పారు. గోపవరం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తమ పరిధిలోని మురుగు తటాకాల నిర్మూలనకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

రంజాన్ తోఫా అందజేత

పోరుమామిళ్ల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ సందర్భంగా బంగారు షాపు యజమాని షేక్ హసన్‌సాహెబ్ ఆధ్వర్యంలో 150 మంది ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండుగకు కావలసిన నిత్యావసర వస్తువులు, బియ్యాన్ని ఇతర సామగ్రిని అందజేశారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో రమణారెడ్డి, రాళ్లపల్లె నరసింహులు, రాజీవ్‌బాషా పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

జమ్మలమడుగు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు పట్టణంలోని పలగాడి వీధిలో గౌషియా మసీదు వద్ద శుక్రవారం సాయంత్రం ముస్లింలకు టీడీపీ ఆధ్వర్యంట ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాల్లోని ఆయా మసీదులకు సంబంధించి ముస్లింలకు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా భూపేశ్‌రెడ్డి గౌషియా దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకుచెందిన ముస్లింలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాలమహానాడు సింహగర్జనకు తరలిరావాలి

బి.కోడూరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి) : తిరుపతిలో 23న (ఆదివారం) జరగబోయే రాయలసీమ మాలమహానాడు సింహ గర్జన సమావేశానికి హాజరు కావాలని మండల మాలమహానాడు అధ్యక్షుడు చాటకొండు విజయరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలను తక్కువ చేసి చూపించే వర్గీకరణలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో భాగంగా ఆదివారం తిరుపతిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని దీనికి మండలం నుంచి మాలసహోదరులు తరలిరావాలని ఆయన కోరారు.

ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ నాయకుల కృతజ్ఞతలు

ప్రొద్దుటూరు టౌన్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మాణం చేసిన తెలుగుదేశం ప్రభుత్వానికి ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఏపీఎమ్మార్పీఎస్ కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్‌మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలుపడం మాదిగజాతి పోరాట ఫలితమేనన్నారు. వర్గీకరణ ఉద్యమంలో అశువులు బాసినవారి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నారాయణస్వామి, నాగేంద్ర, రాజేశ్వరి, గంగన్న, సుబ్బయ్య, మద్దిలేటమ్మ పాల్గొన్నారు.

పిల్లలకు మంచి విద్యను అందించాలి

ఖాజీపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): చిన్నపిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ భారతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని స్త్రీశక్తిభవన్‌లో పోషకబి, పడాయిబి శిక్షణ కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో పోషక లోపాలను గుర్తించి వారికి మంచి పోషకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ రమాదేవి, జహరాబీ, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

చాపాడు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): టెన్త్ పరీక్షలలో నిబంధనాలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. చాపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కస్తూర్బాగాంధీ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను శుక్రవారం సిట్టింగ్‌స్క్వాడ్ విజయలక్ష్మి, తహసీల్దారు రమాకుమారి, ఎంఈవో రవిశంకర్ తనిఖీ చేశారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడాలి

బద్వేలు/రూరల్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజంకోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని బద్వేలు ఎక్సైజ్ సీఐ వి. సీతారామిరెడ్డి కోరారు. శుక్రవారం డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు.కాగా యువత మాదకద్రవ్యాల మత్తుకు బానిస కావద్దని అర్బన్ సీఐ రాజగోపాల్‌యాదవ్, ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డిలు అన్నారు. స్థానిక చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు వాడడం వల్ల జరిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అధ్యాపకులు ర్యాలీ చేశారు. కళాశాల కరస్పాండెంట్ గౌతంకుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.